

## అంగరంగ వైభవంగా దీపావళి పర్వదిన వేడుకలు

నరక చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో అన్ని పల్లెల్లో ప్రజలు అంగరంగ వైభవంగా ఈ దీపావళి పండుగ వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళలు వేకువజామునే లేచి శ్రీకృష్ణుడు సత్యభామలకు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు చీకటిని తరిమికొట్టి వెలుగును నింపే ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లో సరికొత్త కాంతులను నింపాలని కుటుంబ సభ్యుల ఆనందోత్సహాల మధ్య దీపావళి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.



జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




శనివారం 2, నవంబర్ 2024 8 పేజీలు




# సగమే సస్యశ్యామలం!

- చెక్ డ్యాం నీరు కొంతమేరకే
- నీరు లేక ఎండుతున్న పంటలు
- ఒక పక్క క్షేమం.... మరొక పక్క క్షామం
- మరొక చెక్ డ్యాం కావాలంటున్న రైతులు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : చర్ల మండలం తిప్పాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బత్తినపల్లి గ్రామంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. గ్రామంలో సగంపొలాలకు సాగునీరు అంది రెండు పంటలు సమృద్ధిగా పండుతుంటే సగం పొలాలు వర్షాధారంగా ఉండి పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయి. పూర్తిగా ఆదివాసీ ప్రజలు ఉన్న బత్తినపల్లి గ్రామంలో నాలుగేళ్ల క్రితం వరకు వ్యవసాయం పూర్తిగా వర్షాధారితమే. వానలు పడితే పండుగ లేదంటే దండుగ. వర్షాభావ పరిస్థితుల్లో గ్రామానికి సమీపంలో ఉన్న గుళ్ళ వాగు ప్రవాహానికి బండరాళ్లతో అడ్డుకట్ట కట్టి ఆ నీటిని ఆయిల్ ఇంజన్ల సహాయంతో పొలాలకు మళ్ళించేవారు. ఈ ఇబ్బందులు పడలేక పలుమార్లు అధికారులకు, ప్రభుత్వానికి తమ గోడును విన్నవించగా గిరిజన రైతులకు మేలు చేకూర్చే సదుద్దేశంతో గత ప్రభుత్వం హయాంలో 2021లో 32 లక్షల వ్యయంతో గుళ్ళవాగుపై చెక్ డ్యాంను నిర్మించారు. దీనివల్ల సుమారు రెండు వందల ఎకరాలకు ఖరీఫ్, రబీ రెండు సీజన్ లకు పుష్కలంగా సాగునీరు అందుతుంది.

2లో



# నకిలీ భూతం రైతుకు శాపం

- మొలుకెత్తుని మిర్చి విత్తనాలు
- నష్టపోయిన రైతన్నలు
- పట్టించుకోని అధికారులు



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- నకిలీ భూతం రైతులను ఏళ్ల తరబడి వెంటాడుతుంది.ప్రభుత్వాలు మారినా,అధికారులు మారినా నకిలీ దందా అన్నదాతలపై పంజా విసురుతూనే ఉంది.చేసిన శ్రమ పెట్టిన పెట్టుబడిని నిర్వీర్యం చేస్తోంది. రైతుల ఆశలను ఆవిరి చేసి కన్నీరు పెట్టిస్తోంది.చిన్న చినుకు పడగానే రైతులు ఎంతో ఆశతో మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి ఉత్సాహంతో సాగు పనులు మొదలుపెట్టారు.కానీ నకిలీమాయజాలానికి అవి మొలకెత్తడం లేదు.వాటిని చూసిన రైతులు ఇంకెన్నీసార్లు మోసపోవాలి దేవుడా అంటూ విలపిస్తున్నారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామానుజవరం మిర్చి రైతుల ఆవేదనపై "నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం.

2లో

# చెరగని చిరునవ్వుల వనమా..

- నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి
- ఘనంగా మాజీ ఎమ్మెల్యే వనమా పుట్టినరోజు వేడుకలు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - గడిచిన 50 యేళ్ళ తన రాజకీయ ప్రస్థానం ఎన్నో పదవులను అలంకరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వనమా నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పుట్టినరోజును పురస్కరించుకొని పాతపాల్వంచలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

2లో

## ఈనెల 3న 20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

- కుల,మత, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం
- విలేఖరుల సమావేశంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు



2లో

# సగమే సస్యశ్యామలం!



వాగుపై గిరిజనులు రాళ్ళతో కట్టిన కట్ట

మొదటి పేజీ తరువాయి

దీనికి తోడు మాజీమంత్రి జలగం ప్రసాదరావు తమ తల్లిదండ్రులైన జలగం వెంగళరావు, మంగాయమ్మల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా సబ్సిడీపై గిరిజన రైతులకు సాగునీటి మోటార్లను అందించడంతో ఆ రెండు వందల ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు సాగుచేస్తూ గ్రామంలో సగంమంది రైతులు లాభ పడుతున్నారు.

### సగమే సస్యశ్యామలం

గ్రామంలో మరొక పక్క ఉన్న సుమారు 150 ఎకరాలకు ఈ చెక్ డ్యాం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. అవి పూర్తిగా వర్షాధారమే కావడంతో పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు అందక ఎండిపోతూ రైతులకు ప్రతి ఏడాది నష్టం చేకూరుతుంది. కొన్ని వరిపొలాలు పొట్టదశకు రాకుండానే ఎండుతున్నాయి మరికొన్ని పొలాల్లో పాలపొట్ట దశలో సాగునీరు లేక పోవడంతో వరి కంకులు నల్లగా మారి గింజలు తాలుగా మారుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంటుంది. ఈ కారణంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గుళ్ళవాగుపై మరొక చెక్ డ్యాం నిర్మిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం ఉండదని లేదంటే ప్రతీ ఏడాది నష్టం చవిచూడవలసి వస్తుందని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రైతుల కోరిక మేరకు మరొక చెక్ డ్యాం నిర్మిస్తే గ్రామం మొత్తం సస్యశ్యామలం అవుతుందని, రెండు పంటలూ పండించి తాము ఆర్థికంగా అభివృద్ధి చెందుతామని రైతులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ గోడును ఆలకించి గుళ్ళవాగుపై రెండవ చెక్ డ్యాం నిర్మించి రైతాంగాన్ని ఆదుకోవాలని బత్తినపల్లి గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### సాగునీరు అందక తీవ్ర నష్టం చవిచూస్తున్నాం.. కల్లూరి సీతారాములు.... రైతు



మాకు వ్యవసాయానికి వర్షపునీరే ఆధారం. సెప్టెంబర్ నెలలో వర్షాలు కురవక వరిపైరు ఎండిపోయింది. గింజ తయారయ్యే దశలో నీరు అందక తాలుగా మారుతున్నాయి. ఇంకొక్క మూడు తడులు అందితే పంట చేతికొస్తుంది లేదంటే తీవ్రంగా నష్టపోతాము. ప్రతీ ఏడాదీ ఇదే పరిస్థితి ఉండడం వల్ల సాగు వ్యయం కూడా రావడంలేదు. ఈ కారణంగా ప్రతీ ఏడాదీ అప్పులు పెరగడమే తప్ప తీరే పరిస్థితి కనబడడం లేదు. ప్రభుత్వం మాపై దయ చూపాలి.

### రెండవ చెక్ డ్యాం నిర్మించాలి......కొమరం వెంకటేశ్వర్లు..... రైతు



గుళ్ళవాగుపై మరొక చెక్ డ్యాం నిర్మిస్తే సుమారు 150 ఎకరాల్లో రెండు పంటలు పండుతాయి. చెక్ డ్యాం నీరు అందుతున్న పొలాల్లో రెండు సీజన్లలో పంటలు సాగవుతున్నాయి. మా ఊరిలో కొంతమంది రైతులు మిర్చి, పత్తి వంటి ఆరుతడి పంటలు కూడా చెక్ డ్యాం లోని నీరు ఆధారంగా వేస్తున్నారు. మరొకపక్క నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయి. గుళ్ళవాగుపై ఇంకొక చెక్ డ్యాం నిర్మిస్తే మా సమస్య పరిష్కారం అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మా మొర ఆలకించాలి.

# చెరగని చిరునవ్వుల వనమా

మొదటి పేజీ తరువాయి





అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వనమా ప్రజల మనిషిగా ప్రతి ఒక్కరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వనమా ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, వాగులపై వంతెనలు, గ్రామాల్లో రోడ్లు అభివృద్ధి పనులు చేపట్టిన వనమా అధికారంలో ఉన్న లేకున్న ప్రజాభిమానం తగ్గలేదన్నారు. అనంతరం వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన 50 యేళ్ళ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని తనతో పాటు తన కుటుంబాన్ని కూడా ప్రజా సేవకు అంకితం చేశానన్నారు. తన తుదిశ్వాస వరకు ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్, కెటిఆర్‌ల ఆశీర్వాద బలంతో పాటు కార్యకర్తలు చూపెడుతున్న సంపూర్ణ అభిమానం తనకు ఆయుషు పెంచుతుందని ఏ కష్టం వచ్చినా.... కార్యకర్తలను వదిలి పెట్టకుండా కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉంటానని తెలిపారు. అనంతరం వనమా వెంకటేశ్వరరావు-పద్మావతి దంపతులను వేద మంత్రలతో పండితులు ఆశీర్వదించారు. కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని, బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్‌చైర్మన్ దామోదర్, టిబిజికెఎస్ నాయకులు కాపు కృష్ణ, మాజీ ఎంపిపిలు బాదావత్ శాంతి, భూక్య సోనా, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రతన్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు ఆరీఫ్‌ఖాన్, అబ్దుల్‌హలీమ్, మాజీ కౌన్సిలర్లు మాదా శ్రీరాములు, రుక్మాంగధర్ బండారి, కొండా స్వామి, తలుగు అశోక్, ఎండి.అహ్మద్, నాయకులు మద్దెల సుధీర్, జగడం కిరణ్, నవతన్, రాజేష్, బొమ్మిడి రమాకాంత్, శ్రీకాంత్, అనుదీప్, లావుడ్యా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3న 20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

**ఖమ్మం, సూర్య బ్యూరో :** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న(ఆదివారం) తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జె ఏ సి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్యతో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానీతులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుల, మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వన సమరాధనకు ఉద్యోగుల కుటుంబాలకు వచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నకిలీ భూతం రైతుకు శాపం

మొదటి పేజీ తరువాయి



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారు. మిర్చి పంటకు ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఈ పంట సాగుకు రైతులు మొగ్గు చూపారు.కానీ దళారుల ధనదాహం రైతులను నిండా ముంచింది.నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టి జేబులు నింపుకున్నారు.గంపెడు ఆశతో సాగు పనులు మొదలుపెడితే మొక్క పెరగదు.ఒకవేళ పెరిగినా పూత ఉండదు.పూత వచ్చినా కాత ఉండదు.ఇలా రైతులు ప్రతీ ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు.ఖమ్మం జిల్లా, తల్లాడ మండల పరిధిలోని రామానుజవరం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి శ్రీనివాస నర్సరీకి చెందిన కోడూరు వెంకటనారాయణ,కోడూరు లక్ష్మీనారాయణ అనే రైతులు జూన్ 26వ తారీకున ముదిగొండ మండల పరిధిలోని సువర్ణపురం గ్రామంలో గల శ్రీ బాలాజీ సీడ్స్ నందు కేజీ రూ"55000 హెచ్చించి రెండు కేజీల "భాగ్య సీడ్స్" ని కొనుగోలు చేశామన్నారు. అనంతరం వాటిని తీసుకొచ్చి తమ నర్సరీ లోని ట్రైలలో విత్తగా మొలకెత్తకపోవడంతో సమాచారాన్ని విత్తనాలు కొనుగోలు చేసిన షాప్ యజమానికి సమాచార అందించిన స్పందించలేదని వారు అంటున్నారు.నకిలీ విత్తనాలతో తాము భారీగా నష్టపోయామని, తమకు న్యాయం చేయాలని వారు అంటున్నారు. నకిలీ దందాను రూపుమాపేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా దందా మాత్రం ఆగడం లేదు.గతంలో వివిధ కంపెనీలకు చెందిన బాధ్యులు,జిల్లాలోని పలు కంపెనీల డిస్ట్రిబ్యూటర్లు,వ్యాపారులపై అధికారులు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించి,ఆయా దుకాణాల లైసెన్సులు కూడా రద్దు చేసిన కానీ గ్రామాల్లోని చోటా నాయకులే విత్తన వ్యాపారులుగా అవతారమెత్తి రైతుల పొట్టకొడుతున్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 2, నవంబర్ 2024

# పత్తికి 15వేల గిట్టుబాటు ధర ప్రకటించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సభ్యులు పున్నం చంద్

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** పత్తికి పదిహేను వేలు గిట్టుబాటు ధర ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ సభ్యులు డి పున్నం చందు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేస్తుంటారని, ప్రతి సంవత్సరం గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యం సంభవించి పంటలు నష్టపోవడం, ప్రభుత్వం నుండి మద్దతు ధర లభించక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వచ్చిన పంట విక్రయించడానికి మార్కెట్ కు వస్తే దళారుచేతుల్లో మోసపోయి రైతులు అప్పులు పాలవుతున్నారని వారన్నారు. మార్కెట్లో పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు తేమ శాతం పేరుతో ప్రభుత్వ ధరకు 1000 నుండి 1500 రూపాయల తేడాతో కొనుగోలు చేస్తూ రైతుల కష్టాన్ని సొమ్ము ను దళారులు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసాను రైతులకు, కౌలు రైతులకు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



# నేడు సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

### హాజరుకానున్న ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** భారత కమ్యూనిస్ట్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ సిపిఐ కార్యాలయం "సి ఆర్ భవన్"లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ 100 సవంత్సరాల వేడుకలు, 2025 పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణ, భవిష్యత్తు కర్తవ్యాలు, శాఖలు, మండలాల పార్టీ, ప్రజాసంఘాల మహాసభలు, జనసేవాదళ్ నిర్మాణం, పోరాట, నిర్మాణ కర్తవ్యాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలమునకు హాజరుకావాలని కోరారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు సూర్య ( మేజర్ న్యూస్)–** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మోతే పట్టినగర్ గ్రామంలో రెండు కిలోమీటర్ల మేరకు ఒక్కోటి 20 లక్షల రూపాయల విలువ గల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేశామని తెలిపారు రానున్న రోజులలో నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇంగువ రమేష్, బెల్లంకొండ రామారావు, టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మండల నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి సంపత్ ను ఆశీర్వదించిన ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని నల్లకుంట గ్రామంలో మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న కురసం వెంకటేష్ ఈశ్వరి దంపతుల ముద్దుల తనయుడు చిన్నారి సంపత్ పుట్టినరోజు వేడుకలలో తెలంగాణ ఉద్యమ నేత, మండల కాంగ్రెస్ నాయకులు సేవారత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పాల్గొని పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవి సంపత్ కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయతతో పలకరించారు వారి యోగాక్షేమలను అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు ముళ్ళపూడితో పాటు కాంగ్రెస్పార్టీ నాయకులు తంగెళ్ల విశ్వనాథం,తమ ఆదినారాయణ పాల్గొన్నారు.





# బొగ్గు ఉత్పత్తిలో సెంచరీ కొడుతున్న ఇల్లందు ఏరియా

### అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి 139 శాతం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి ప్రతినెల ఇల్లందు ఏరియాలో యాజమాన్యం విధించిన లక్ష్యాన్ని అధిగమిస్తూ సెంచరీ కొడుతున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ మాసంలో కూడా యజమాన్య లక్ష్యాన్ని అధికమించి బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ, అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను తెలిపారు. అక్టోబర్–2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.12 లక్షల టన్నులకు గాను 4.34 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 139 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 2.12 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.44 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.72 ఇల్లందు ఏరియా లో 2.56 లక్షల టన్నులు మొత్తం 4.28 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో 55 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా కు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 20.09లక్షల టన్నులకు గాను 24.27లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 121 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో నిలిచింది. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టూజియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డా ప్రసాద్ ను పరామర్శించిన వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** అనారోగ్య భారిన పడి హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు, తుమ్మల ముఖ్య అనుచరుడు దొడ్డా ప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, పట్టు పరిశ్రమల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా ప్రసాద్ ఆరోగ్యం స్థితి గతులపై అరా తీసి వైద్యులను అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ క్రమం లోనే వైద్యులతో మాట్లాడుతూ దొడ్డా ప్రసాద్ కు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.



# నిస్వార్ధ సమాజ సేవ అమూల్యమైనది





### ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు
### వలస ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ
### ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**కరకగూడెం,సూర్య( మేజర్ న్యూస్)** నిస్వార్ధ సమాజ సేవ ఎంతో అమూల్యమైందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ అడుగులు వెయ్యాలని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం కరకగూడెం మండలంలోని రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మాధన్నగూడెం వలస ఆదివాసీలకు 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్' సభ్యులు,కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిధిగా పాల్గొని సుమారు 80 కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సేవ సమాజంలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని, సామరస్యం, ప్రేమ, సహకారం వంటి గుణాలను పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా దోమ తెరలను విధిగా వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఆరోగ్యం ఉండడమే నేటి రోజుల్లో గొప్ప ఆస్తి అని అన్నారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్, ఫౌండేషన్ సభ్యులు షేక్ వసీం అక్రం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయానికి బంగారపు వడ్డానం అందజేత

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయానికి దామరచర్ల గ్రామానికి చెందిన సోమరాజు వెంకట లక్ష్మీనరసింహారావు – లీలా దంపతులు బంగారపు వడ్డానాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా రూ 1.50 లక్షలు విలువ చేసే బంగారపు వడ్డానాన్ని, పట్టు వస్త్రాలను, ఆలయ పండితులు వెంకన్న శర్మకు దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా కుటుంబ వారసత్వంగా ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్నారు. అనంతరం ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సోమరాజు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదంతో బాగు పడ్డ పేదల బ్రతుకులు

### వర్ధంతి సభలో ఎంఎల్ఏ కోరం కనకయ్య



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి గా ఉన్న రోజుల్లో గరీబీ హటావో నినాదంతో అనేక మంది పేదలబ్రతుకుల్లో వెలుగు నింపారని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఇందిర వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన సభలో తొలుత ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఎంఎల్ఏ ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం గేరిబీ హటావో,20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరా గాంధీ అని,బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి ఆశయాలను కొనసాగించి,ఆమె అడుగు జాడల్లో నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని,పేదలకోసం అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దానియల్, పులి సైదులు, మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపెల్లి స్వరూప,మున్సిపల్ మాజీ చైర్మన్ అనసూయ,నాయకులు అక్కిరాజు గణేష్ ,ఠాకూర్ రాజేందర్, చెల్లా శ్రీనివాసరావు,మడుగు సాంబమూర్తి, చెంచమ్మ,వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కోరం కనకయ్య





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లంద శాసనసభ్యులు కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో డిఎంఎఫ్టీ నిధులు రూ.21 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. అనంతరం సంపత్ నగర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాల హెచ్ఎం జగన్, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చేతి పంపు బోరింగు నిల్వ ఉన్న నీటి సమస్యలను, పాఠశాల ఆవరణం చుట్టూ ఉన్న చెత్తలను త్వరితగతిన తొలగించాలని శుభ్రత పాటించాలని సూచించారు. అవసరమైతే ఐటిడిఏ పిఓ తో మాట్లాడి పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు దేవా నాయక్, ఈది గణేష్, రెడ్యా, సర్దార్, సమ్మయ్య, మధు, శివాజీ, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుడు అదృశ్యం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- వయోవృద్ధుడు అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై గంజి స్వప్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రాయి గూడెం గ్రామానికి చెందిన బానోతు భాద్య (76) గురువారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్ళాడు సాయంత్రం అయినా కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇళ్లకు, స్నేహితుల ఇళ్లకు, ఫోన్లు చేశారు. వారు ఇక్కడకు రాలేదని తెలపడంతో కంగారు పడ్డ కుటుంబ సభ్యులు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్వప్న తెలిపారు. వృద్ధుడు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తెల్లపంచ, తెల్లచొక్కా, తెల్లటవల, ధరించి ఉన్నాడు. వృద్ధుడి రంగు తెలుపు అని తెలిపారు. సమాచారం తెలిసినవారు వెంటనే చంద్రుగొండ పోలీస్ స్టేషన్ 8712682043, 8374909268 ఫోన్ నెంబర్లకు తెలుపగలరని తెలిపారు.

# వైన్స్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ఎమ్మార్పీ రేటును అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి లక్పతి నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిండికేట్ దారుల దోపిడి మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని, వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పొడుస్తూ గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని అన్నారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ , బీర్ బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారనీ అన్నారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో త్వరలోనే ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని, హెచ్చరించారు.

# సేవాదళ్ జనరల్ సెక్రటరీగా రజనీకాంత్ నియామకం

### లేళ్ల చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

### రజనీకాంత్ ను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన మంగీలాల్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – వైరా నియోజకవర్గ సేవాదళ్ జనరల్ సెక్రటరీగా మండల కేంద్రం న్యూ కాలనీకి చెందిన కాశీమల్ల రజనీకాంత్ నియమితులయ్యారు. నవోదయ కాంప్లెక్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని రజనీకాంత్ అందుకున్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ నూతనంగా వైరా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీగా నియమితులైన రజనీకాంత్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రజనీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ లు తినిపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకురు మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ కొదుమూరి దయాకర్ రావు,భద్రాద్రి జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రటరీ కోదుమురి కోటేశ్వరరావు,అశ్వారావు పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ బి బ్లాక్ అధ్యక్షులు చాపలమడుగు లక్ష్మణ్, చంద్రుగొండ మండల సేవాదళ్ అధ్యక్షులు బుగ్గా శ్రీనివాస్, జూలూరుపాడు మండల సేవాదళ్ జనరల్ సెక్రటరీ మాదుగుల నాగరాజు, ప్రెసిడెంట్ భుక్యా అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, నున్నా రంగారావు, నర్వినేని పుల్లారావు, మాచినేని సత్యనారాయణ, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు,షేక్ మహబూబ్, కోట కుమార్ బాబు, మాజీ ఎంపీటీసీ రాంజీ, పనితి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దీపావళి సంబరాలు







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- వెలుగులు విరజిమ్మే దీపావళి పర్వదిన వేడుకలు చంద్రుగొండ మండలంలో అంబరాన్నంటాయి. ఊరువాడ చిన్న పెద్ద తేడా లేకుండా దీపావళి వేడుకల్లో పాల్గొని టపాసులు మోత మ్రోగించారు. గురువారం మండల వ్యాప్తంగా ఉన్న తెలుగు లోగిళ్ళలో దీపావళి సంబరాలు అంబరాన్నం టాయి. ఊరువాడ ప్రమిదల వెలుగులతో పండుగ శోభ సంతరి చుకుంది. నూతన వస్త్రాలంకరణలతో చిన్న పెద్ద సందడి చేశారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. వ్యాపారులు దుకాణాలను అందంగా ముస్తాబు చేసి లక్ష్మీ పూజ చేశారు. ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాల్చారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మండల అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో మాజీ దేశ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోను, జగదాంబ సెంటర్ లోను, ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో, గోవింద్ సెంటర్లోని ఇందిరాగాంధీ విగ్రహాలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతు స్వర్గీయ మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ ప్రపంచ పటంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పరిపాలన అందించి ఎందరో దేశాధినేతల ప్రశంసలు పొందిందని అన్నారు. సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్నో సంస్కరణలు సంక్షేమాలు తీసుకొచ్చిన అందించిన ఘనత ఇందిరాగాంధీదేనన్నారు. నాటికి నేటికి ఏనాటికి ఇందిరమ్మ రాజ్య పరిపాలన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రతి పేద మధ్యతరగతి ప్రజలు కోరుకుంటున్నారని ఆ కోరికను రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రానున్న కాలంలో నెరవేర్చు కోనున్నామని, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ రానున్న కాలంలో చూడబోతున్నామని కోరం కనకయ్య అన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా అధికారంలోకి తీసుకొచ్చినప్పుడే ఇందిరమ్మ కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా,మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, సీనియర్ నాయకులు సాంబమూర్తి, బొల్లసూర్యం,చిల్లా శ్రీనివాస్, అయ్యప్ప టెంపుల్ చైర్మన్ సదానందం, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము,ఇల్లందు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాంబాబు,నాయకులుఎట్టి హరికృష్ణ,ఆలెం కిరణ్, సురేందర్, పద్మ,పార్వతి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆజాం, అంక పాక నవీన్ కుమార్, గిన్నారపు రవి. పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్,పట్టణ ఉపాధ్యక్షులు జెట్టి కిషోర్, ఐజాక్, జాన్సన్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, చెంచమ్మ, నిర్మల, సోను,హరినాద్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి అంటే చెడును పారుతోంది మంచిని సాధించడమే..

## –దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్న మండల ప్రజలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్1) మండలంలోని పల్లె గ్రామాలలో దీపావళి పండుగ సందడి..ధన త్రయోదశి దీపావళి పండుగ గురువారం,శుక్రవారం దీపావళి పండుగ ఘనంగా ప్రజలు పండుగ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో దీపకాంతులతోని దీపావళి పండుగను చీకటి వెలుగు నుంచి దీపాలను వెలిగిస్తూ చెడుపై మంచిని కోరుకునే దీపావళి.రాబోవు కాలంలో వెలుగు నివ్వాలని శ్రీలక్ష్మిని పూజిస్తూ ధన ధాన్యాలు వ్యవసాయ పంటలు సమృద్ధిగా పండాలని రైతులు కోరుకుంటున్నారు.దీపావళి పండుగ సందర్భంగా సింగరేణి గ్రామంలో బాణాసంచాను టపాసులను కాకర్లను కాలుస్తూ చిన్న పెద్ద





తేడా లేకుండా సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్న సింగరేణి మండల ప్రజలు.. కారేపల్లిలో తమ కుటుంబ సమేతంగా కొడ ుకులు మన వాళు మనవరాళ్లతో సంతోషంగా ఈ దీపావళి పండగ బాగా సంతోషంగా చేస్తున్నాం.ఈ సందర్భంగా సింగరేణి గ్రామంలో ప్రమ ుఖ వ్యాపారస్తులు మొరిసెట్టి కుటుంబం ఇంటిముందు రకరకాల టపాసులు కాలుస్తూ వచ్చి పోయే బాటసారిలను మందలిస్తూ.. వారిని సంతోష పెడుతూ వారు సంతోషపడుతూ ఎంతో సంతోషంగా గడపాలని మొరిశెట్టి శంకర్ నారాయణ ప్రజలను కోరారు

## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని రామానగరం గ్రామంలో ఐకెపి ద్వారా సన్న రకం , లావు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు రైతులు కు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ,ప్రభుత్వ అధికారులు ఏవో ఏపిఎం సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి ,మండల కాంగ్రెస్ నాయుకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలకు తోడుగా కాంగ్రెస్ ప్రభుత్వం- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

**–3 లక్షల 30 వేల చేప పిల్లలును విడుదల చేసిన**

**– ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్**



**సత్తుపల్లి సూర్యా మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని బేతుపల్లి గంగారం పెద్ద చెరువు లో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ 100% రాయితీ పై ఇచ్చిన 3లక్షల 30వేలు చేప పిల్లలు ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విడుదల చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం మత్స్యకారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది అని, మత్స్యకారుల సమస్యలు ను రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి , తుమ్మల , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తాను అని తెలియజేసినరు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి ,ఎంపీడీఓ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గిరిజన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వుకే కన్నరావు,ఉప అధ్యక్షులు పొదిలి మరేశ్వరరావు,సంఘం సభ్యులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, మత్స్యకారులు పాల్గొన్నారు.09

## వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు - ఎమ్మెల్యే మట్ట

**–ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని గంగారం గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి సేవలను అడిగి తెలుసుకున్నారు.రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు.రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు.రోగుల ఓ పీ, వైద్యులు హాజరు రిజిస్టర్ పరిశీలించారు.టీకా కోసం వచ్చిన వారికి సరైన పద్ధతిలో టీకాలు ఇవ్వాలని సూచించారు,ఆసుపత్రిలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా నివాసంలో దీపావళి సంబరాలు

**– దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట దంపతులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ నివాసంలో కుటుంబ సభ్యులు తో కలిసి దీపావళి పండుగ సందర్భంగా కుమార్తె లు నీలోత్పలా, విపంచి, విరాజీ (లవ్లీ,మిన్నీ, మిక్కి ) , మట్టా యువసేన తో కలిసి దీపావళి టపాసులు ఉత్సహం గా కాలుస్తూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినరు.ఈ కార్యక్రమం లో భరత్, దిలీప్, సందీప్, అజయ్, వంశీ, కిచ్చా, హమీద్, హేమంత్,దీపక్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**



పోగొట్టుకున్న సెల్ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు సీఐ మురళి శుక్రవారం అందించారు. ముదిగొండ మండలంలో మేడేపల్లి కి చెందిన పగిల్ల భూలక్ష్మి, ముదిగొండకు చెందిన దోమల జగదీశ్, అద్దంకి రమేష్ లు వారియొక్క మొబైల్ ఫోన్ లను వివిధ ప్రదేశాలలో ఎక్కడో పడేసుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు వివరాలు నమోదు చేసి ఫోన్లని గుర్తించి బాధితులకు అందించారు. ఎవరైనా సెల్ఫోన్ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని సీఐ మురళి సూచించారు.

## మైనారిటీ గురుకులంలో తెలుగు పోస్టుకు దరఖాస్తుల అహ్వాన..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 1) మండలంలోని ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న వైరా మైనారిటీ బాలిక గురుకులంలో ఖాళీగా ఉన్న పీజీటీ తెలుగు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్కైలజ శుక్రవారం తెలిపారు.ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టును భర్తీ చేయటం జరుగుతుందన్నారు. సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, బీఎడ్, పీజీ లలో 55శాతం ఉత్తీర్ణత కల్గి ఉండాలని,బోధనలో కనీసం 3 ఏండ్ల అనుభవం ఉండాలని తెలిపారు. అసక్తి గల అభ్యర్దులు ఈనెల4లోపు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. వివరాలకు 970 4149212 సంప్రదించాలన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు

**– హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, అధ్యాపకులు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు రూ.950 నుండి రూ. 1330, రూ. 1100 నుండి రూ. 1540 లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగిందని ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ కుంచపర్తి బాలుర పాఠశాలలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల ద్వారా 480 విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు తెలిపారు. పెరిగిన చార్జీల ద్వారా విద్యార్దులకు మెరుగైన ఆహారం పొందుతారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క కి, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, అధికారులకు కుంచపర్తి పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస రావు, డిప్యూటీవార్డెన్ కె.శిరీష, ఎ.టి.పి. ఎ. జ్యోతి, ఎస్కె అజీమ్ జాని,జి. ప్రసాద్ ఇతర ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేసారు.

సూర్య www.suryaa.com

శనివారం 02 నవంబర్ 2024

# తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే...

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## –ఇంటింటి సర్వే సన్నద్ధతపై నియోజకవర్గ బాధ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. డాటా నమోదుకు ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రక్రియలో తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ అధికారులు అన్ని స్థాయిల్లో సూపర్ చెక్ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, డిప్యూటీ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య శాఖ అధికారి సోమశేఖరశర్మ, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## –డ్రైవర్లకు 5 లక్షల భీమా కల్పనకు కృషి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, పాత డిఆర్డీఏ కార్యాలయ సందర్శన సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్ల వద్ద ఆగి, వారితో ఆర్థిక స్థితిగతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లతో వారు ఎక్కడి నుండి ఎక్కడికి ఆటో నడిపేది, స్వంత లేదా కిరాయి ఆటో, రోజువారి సంపాదన, పిల్లలు ఏం చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గుర్తించిన ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పోరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. నగరంలోని ఆటో డ్రైవర్లకు 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరఫున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ అన్నారు. ఒక కాలు లేని దారేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లు శ్రీనివాస రెడ్డిని కృత్రిమ కాలు గురించి అడిగారు. బరువు ఎక్కువగా ఉండడంతో కృత్రిమ కాలు అమర్చుకోలేదని తెలుపగా, కలెక్టర్ వివరాలు తెలుసుకొని, తేలికైన కృత్రిమ కాలు అమరుచ్చుకోవాలన్నారు. ఆటో గేర్లు, నడిపే విధానం గురించి కలెక్టర్ ఆటోలో కూర్చొని పరిశీలించారు. ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజుల లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం...

## –పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం

## –హోంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమిషనర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పోలీసుశాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నా రు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో హోంగార్డు ఆఫీ సర్లశాఖ పరమైన సమస్యలు నేరుగా తెలుసుకు నేందుకు ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ... పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హోంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రిట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కా రిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘునకు పాల్పడవద్దని సూచించారు. హోంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఆనం తరం హోంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్ ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమిషనర్ గారికి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లు దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## –మధిర టౌన్ ఎస్.ఐ సంధ్య



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ట్రాన్స్ జెండర్లు ఇనామ్ కోసం దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మధిర టౌన్ ఎస్.ఐ సంధ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ట్రాంజెండర్ల కు టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ.. ఇంటిల్లిపాది సంతోషంగా చేసుకునే వేడుకలు, గృహప్రవేశాలు, పెళ్లిళ్లు, ప్రారంభోత్సవాలు ఇంకా ఏదైనా వేడుక చేసుకునే సందర్భంలో ఇంటి ముందు వేసి ఉన్న టెంట్ ను గమనించిన కొంతమంది ట్రాన్స్ జెండర్ లు, ఆ ఇంటి వద్ద వాలిపోయి, ఇంటి యజమానికి చుక్కలు చూపిస్తున్న పలు సంఘటనలు వారి దృష్టికి వస్తున్నవని, వేడుక జరుపుకునే వారు వేలకు వేల రూపాయలు ఇచ్చేంతవరకు రకరకాలుగా వేధిస్తూ ఇంటిల్లిపాది ముందు దుర్భాషలు ఆడుతూ, దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు పలు సంఘటనలు దృష్టికి వస్తున్నవన్నారు. ఇటువంటి వారు వారి జీవనోపాధి కోసం గౌరవంగా వుండే ఏదైనా వృత్తి గానీ లేక చిన్న చిన్న పనులు చేసుకుని జీవించాలి తప్ప ఇతరులపై పడి దౌర్జన్యంగా డబ్బులు సంపాదిస్తూ ఇతరుల శ్రమను దోచుకోవడం అనైతికమన్నారు. ఇప్పటికైనా వారు తమ వైఖరి మార్చుకోవాలని, లేని ఎడల వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా ఇటువంటి వేధింపులకు గురైతే బాధితులు వెంటనే డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియజేసినట్లయితే, ఐదు నిమిషాలలో బాధితుల సమక్షంలోనికి దగ్గరలో వున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది , పెట్రో కార్ సిబ్బంది చేరుకొని వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## బదిలీ ఆర్డీవో ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం (సూర్య బ్యూరో): ఇటీవలి బదిలీల్లో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వెళ్లిన జి. గణేష్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు.ఎన్నికలు, వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసి, ఉత్తమ సేవలు అందించారని, ఖమ్మం ఆర్డీవోగా గణేష్ అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అద´నపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో): సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సందర్శించి, భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. భవనంలోని ప్రతి అంతస్తు కలియ తిరిగి పూర్తయిన పనులు, మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ సామర్థ్యం, పనులన్ని ఎప్పటిలోగా పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన ప్రవేశం రెండు వైపులా వుండేలా చర్యలు తీసుకోవాలని, భవనం పైన చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండు అంతస్తులో చిన్న చిన్న పనులు వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాల న్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి ని అభినందించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం (సూర్య బ్యూరో): ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు)లో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హెూంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, హనుమకొండ జెఏన్ స్టేడియంలో జరిగిన 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్. కరీంనగర్ ప్రాంతీయ హస్టల్ లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 200,400 మీటర్లలో ట్రీబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించారు.కార్యక్రమంలో అర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా చర్యలు...

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్. -మత్తు పదార్థాల అలవాటు పడిన పిల్లలకు కౌన్సెలింగ్
### -వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
### -మామిళ్ళగూడెం పాఠశాలలో ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్






ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంత సేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి, వారిని చైతన్య పరిచారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని, మాట్లాడే విధంగా యూ కెన్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని మన ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో 80 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ చదివే బాలికలకు పీరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బేస్ లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిలో విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలని అన్నారు.పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన భోజనం, పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సాధారణంగా ఉపాధ్యాయులకు బాగా చదివే పిల్లలపై శ్రద్ధ ఉంటుందని, మన పాఠశాలల్లో తరగతి గదులలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో బాలికల టాయిలెట్ల నిర్వహణ పై శ్రద్ధ వహించాలని, టాయిలెట్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని, వారి తల్లి దండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సెలింగ్ ఇవ్వాలని, ఇది సులువు కానప్పటికీ టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మన పిల్లలుగా భావించి ఓపికతో పిల్లలను బాగు చేయాలని, వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని, క్రీడలు, చదువులో వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం, ప్లే గ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. పాత డిఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎంఓ రవి, పాఠశాల హెచ్ఎం లక్ష్మీ, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు.....

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, -విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు
### -పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన అదనపు కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో): పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు.జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు, గత 3 నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని విద్యా సంస్థలలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫోక్సో కేసుల ఫైలింగ్, వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్క్యులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే వారిని గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కెవిబి. రెడ్డి, స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ





సన్మానించిన డిఎస్పి, సిబ్బంది..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో పనిచేసి క్రమశిక్షణ, విధి నిర్వహణతో ఆదర్శంగా నిలిచి పదవి విరమణ పొందడం అభినందనీయమని కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రహమాన్ అన్నారు. అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన గంగుల అంజయ్య కు శుక్రవారం పదవి విరమణ వేడుకలను పోలీస్శాఖ అధికారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖ కు అంజయ్య అందించిన సేవలను కొనియాడారు. పోలీస్ శాఖలో 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నారని పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబంతో ఆనందంగా గడపాలని కోరారు. అంజయ్య స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా కామర్లకోట అని, 1989లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా విధి నిర్వహణ మొదలుపెట్టి , హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని విధులు నిర్వహించారని, ఆయన విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ఉత్తర్వులను పాటిస్తూ ఉత్తమ పోలీసుగా ప్రశంసలు రివార్డులను అందుకున్నారన్నారు. అంజయ్య విధి నిర్వహణ పోలీస్ శాఖకు ఆదర్శమన్నారు. అనంతరం ఆయనను మండలంలోని పలు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ శాఖ అధికారులు, కొత్తగూడెం, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సహచర పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే




ఎన్యుమరేటర్లను సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) -** ఈ నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, ఈ రోజు నుండి 3 వ తేదీ వరకు ఇట్టి ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబమునకు హౌస్ లిస్టింగ్ స్టికర్ను అతికించాలని తెలియచేసినారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రములోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలి అని తెలియ చేసినారు. ఎన్యుమారెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు, సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి బి.నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి.బాబూరావు, అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం... మహాభాగ్యం






అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాందాస్నాయక్

**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) -** అమావాస్యను పురస్కరించుకొని నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఒక వరం లాంటిదని అలాంటి కార్యక్రమంలో పాల్గొనడం మహాభాగ్యమని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద వికాస తరంగిణి, అన్నపూర్ణ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్స్వామి పుట్టినరోజు జరుపుకోవడం విశేషమన్నారు. కొత్తగూడెంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, నాయకులు ప్రతి అమావాస్య రోజున నిరుపేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వ్యాపార రంగంలో రాణిస్తూ వచ్చిన లాభంలో కొంత సమాజానికి వెచ్చించడం గొప్ప వరిణామమన్నారు. అన్నదానం చేయడంలో ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, ప్రముఖ వ్యాపారవేత్తలు తాటిపల్లి శంకర్బాబు, కొదుమూరి శ్రీనివాసరావు, పల్లపోతు శ్రీనివాస్, జీవి, నాయకులు కొదురుపాక రాజేంద్రప్రసాద్, గుగులోత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో కల్లోజి షటిల్ ఇండోర్ స్టేడియం

## ఈ నెల 3న ప్రారంభించనున్న ఎస్పి రోహిత్రాజ్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్




**జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) -** మండల కేంద్రంలో నూతనముగా కల్లోజి షటిల్ ఇండోర్ స్టేడియాన్ని కల్లోజి బ్రదర్స్ నిర్మించారు. షటిల్ ఇండోర్ స్టేడియంను ఈ నెల 3వ తేదిన ప్రారంభించడానికి సుము హూర్తం నిర్ణయించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభిస్తారని స్టేడియం నిర్వాహకులు కల్లోజి విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో మండల పరిసర ప్రాంత మండలాల క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొనాలని తెలిపారు.

# ఘనంగా గురుదాసు గుప్తవర్ధంతి సభలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కార్మిక ఉద్యమనేత హక్కుల సాదకుడు గురుదదాస్ గుప్తా వర్ధంతి సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్,డిప్యూటీ యూనియన్ కేంద్ర కార్యదర్శి కే.సారయ్య స్వర్గీయ గురుదాస్ గుప్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుడు గురుదాస్ గుప్తా కార్మిక హక్కుల సాధన కోసం అవిరిల కృషి చేశారని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఏఐటిసి కార్యకర్త శ్రమించాలని వారు కోరారు. దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి, రాష్ట్రంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ యూనియన్ కార్మిక వర్గ సంక్షేమం కోసం ఎర్ర జెండా స్ఫూర్తితో పోరాటాలు చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )అని అన్నారు. శుక్రవారం విఠల్ రావు భవన్ ఆవరణలో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) 105వ ఆవిర్భావ దినోత్సవంనిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ఏఐటియుసి పతాకావిష్కరణ చేశారు. అనంతరం దేవరకొండ శంకర్, బంధం నాగయ్య కే. సారయ్యలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ పాలనలో ఏఐటీయూసీ యూనియన్ 1920 అక్టోబర్ 31 న ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల చేతుల మీదుగా ఆవిర్భవించిందని, దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణలో నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక వర్గాన్ని ఏక తాటి పై నడిపించిన ఘనత ఏఐటియుసి దేనన్నారు. కార్మికులను సంఘటితం చేస్తూ, వారికి జరుగుతున్న అన్యాయాలు ఎత్తి చూపుతూ, పోరాటపటిమను చూపిన ఘన చరిత్ర ఏఐటియుసికి ఉందన్నారు. గత 104 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, 44కార్మిక చట్టాలను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు కోడులుగా విభజించిందని, నాడు రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టీకరణకు, ప్రైవేటీకరణ కు పాల్పడిందని వారు ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఎర్ర జెండా యూనియన్ ఏఐటియుసి ఇచ్చే పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. గుప్తా అశయసాదన కొసం పార్టీ ప్రజా సంఘాలు పనిచెయాలని జనరల్ బాడి సమావేశంలో పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచి ఉపాద్యక్షులు దాసరి రాజారామ్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్ రావు, హమాలి వర్కర్స్ యునియన్ కార్యదర్శి బైరవేని సదానందం, బాణోత్ బాలాజీ,దాట్ల వేంకటేశ్వర్లు, తాంద్ర లక్ష్మీ నారాయణ, వడ్ల శ్రీనివాస్, రవిశంకర్, దాట్ల సుమన్,చేరుకు సారయ్యు, కొత్తపల్లి సాంబమూర్తి, షెక్ వలి, వల్లాల రాజమొగిలి, ఎం శ్రీనివాస్, కనకతార, విజయ, సరోజిని, పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఐఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హాయంలో సొంత స్థలాలలో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు కొత్తగా అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు. సొంత స్థలాలు ఉన్న పేద కుటుంబాలకు గత ప్రభుత్వంలో ఇంటి నిర్మాణ జీవో విడుదల చేసిన క్రమంలో అప్పటి కలెక్టర్ ప్రభుత్వ ఉత్తరాలను అనుసరించి ఇండ్ల నిర్మాణాల కోసం మూడు లక్షల మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందించారని గుర్తు చేశారు. ఆ ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని చాలావరకు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి జీవోను రద్దు చేయడంలో లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గతంలో ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న గృహ లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# న్యాయవాధి మాధవరావుకు మాతృ వియోగం..

### –భ్రమరాంబకు నివాళులు అర్పించిన.. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 01) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాధి సింగరేణి మండలం చీమలపాడుకు చెందిన భాగం మాధవరావుకు మాతృవియోగం కల్గింది. భాగం భ్రమరాంబ (75) గురువారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భ్రమరాంబ పరిస్దితి విషమించి మృతి చెందారు.అమె మృతదేహాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళ్లు అర్పించారు.ఈసందర్భభంగా ఆయన మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో సీపీఐకి భాగం వారి కుటుంబం కొండంత అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఎన్నో నిర్భందాలను ఎదురించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవటంతో భాగం వారి కుటుంబం చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. భాగం భ్రమరాంబ సీపీఐ కార్యకర్తలను తల్లిగా ఆదరించి ప్రోత్సహించారన్నారు. మృతురాలికి భర్త భాగం రంగయ్య, కుమారులు భాగం వెంకటనారాయణ, భాగం మాధవరావు, కూతురు చైతన్య లను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు.భ్రమరాంబకు నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్,వెల్పుల ధన్ రాజ్, కరుణాకర్,పాటి అనంతరామయ్య, తదితరులు ఉన్నారు.

# కంసాని వెంకటేశ్వర్లకు నివాళులర్పించిన రాచబంటి రాము...



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరుడు కంసాని వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి సిపిఐ (ఎం) మండల కార్యదర్శి రాచ బంటి రాము పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాము మాట్లాడుతూ కంసాని వెంకటేశ్వర్లు మరణం పార్టీకి ఎంతో తీరని లోటు అని వారి కుటుంబం పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేసిందని తెలిపారు లింగాచారి మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి మాజీ సర్పంచ్ కోరిపల్లి శ్రీను నారాయణ ఎల్లావుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ

### – చేసినశాసనసభ్యులు కోరం కనకయ్య





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య తెలిపారు. శుక్రవారం కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పదిమందికి రూ 10 లక్షల ఒక వెయ్యి పది రూపాయలు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు 69 మందికి రూ 17 లక్షల 64 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ పాలకులు నిలువునా దోచుకొని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను హెచ్చించి అన్ని రకాల సౌకర్యాలను కలిప్తున్నట్లు వెల్లడించారు. అన్ని గ్రామాలకు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపడ తామని తెలిపారు.గతంలో తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిది ద్దుతానని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, ప్రజాసంఘాలు కలిసి ముందుకు రావాలని కోరారు. రాజక ీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవించాలని విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, డి హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, లాకావత్ సునీత లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్ పలు శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కనకయ్యకు ఆహ్వాన పత్రిక అందజేసిన టీఎన్జీవో నాయకులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
నవంబర్ మూడో తారీఖు నాడు ఖమ్మంలో చెరుకూరు వారి మామిడి తోటలో జరుగు సకల ఉద్యోగుల ఆత్మీయ వన సమారా ధన(ఆత్మీయ సమ్మేళనము) మహోత్సవ కార్యక్రమానికి రావ లసిందిగా ఇల్లందు ఎంఎల్ఏ గౌరవనీయులు శ్రీ కోరం కనకయ్య గారిని గ ఈ రోజున కామేపల్లి మండల రైతు వేదికలో నందు మండల రెవెన్యూ అధికారి సుధాకర్ గారు, ఎంపీడీవో రవీందర్ గారు ఆధ్వర్యంలో టీఎన్జీవో రఘునాధ పాలెం యూనిట్ అధ్యక్షులు మెట్టు వీరయ్య, సెక్రటరీ జె. శ్రీనివాస రావు మరియు కోశాధికారి ఫజల్ యూనిట్ నాయకులు మల్లికార్జున్ ,m. శ్రీనివాస్ కనుమల శ్రీనివాస్, సూర్యం, రవికుమార్, లలిత కుమారి, కృష్ణకుమారి, ప్రతిమ ,వీరభద్రం, నరేష్, మొదలగువారు కలసి ఆహ్వానించడం జరిగింది.

# యాదవ హక్కుల పోరాట సమితి నగర అధ్యక్షులు గా నాగన బోయిన నాగరాజు యాదవ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
యాదవ హక్కుల పోరాట సమితి ఖమ్మం నగర అధ్యక్షులుగా నాగన బోయిన నాగరాజు యాదవ్ నియమిస్తున్నట్టు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు సదరు సమ్మేళన కార్యక్రమంలో హైదరాబాదులో ప్రకటించడం జరిగిందనీ నాగరాజు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దానవాయి గూడెం పెద్ద గొల్ల జాల కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ మధ్య రామ్మూర్తి మాగి ఉమేష్ మారుతి రవి యాదవ్ తదితరులు యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

# పెంట్యాల భారతమ్మను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
అనారోగ్యంతో బాధపడుతున్న పెంట్యాల భారతమ్మ పరామర్శించిన బిఆర్ఎస్ చింతకాని మండల నాయకులు. ఇటీవల జైలుకెళ్లిన పెంట్యాల పుల్లయ్య సతీమణి పెంట్యాల భారతమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయినారు వారిని చింతకాని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమితి సభ్యులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ జి హనుమంతరావు, టిఆర్ఎస్ మండల నాయకులు వెంకటరామయ్య, నరసయ్య, గడ్డం శీను, నన్నక కోటయ్య, నరసింహారావు ,రామారావు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల పొలం బాట......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
మండలంలోని వందనం గ్రామ శివారులో విద్యుత్ అధికారులు రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఏ ఈ శ్రీధర్ మాట్లాడుతూ.. రైతులు తమ మోటర్లకు 3 కె వి ఏ ఆర్ రేటింగ్ గల కెపాసిటర్ లను పెట్టుకోవాలని సూచించడం జరిగినది. దాని మూలన మోటార్లు కాలిపోకుండ వాటికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ మీద భారము పడకుండా వుంటుందని మరియు ఓల్టేజ్ ప్రొఫైల్ మెరుగవుతుంది అని తెలుపడం జరిగినది. అక్కడ వున్న రైతులతో నాణ్యమైన మరియు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు యున్నచో పర్శ్కరించడానికి ఎల్లవేళలో విద్యుత్ సిబ్బంది సిద్ధంగా వున్నారని మరియు గృహజ్యోతికి సంభందించిన వినియోగం నెలకు 200 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని "0" బిలుల్లు ఇస్తున్నామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో .... ఈ సిహెచ్ శ్రీధర్ సబ్ ఇంజనీర్ సందీప్ యస్ వెంకటేశ్వర్లు ఎస్ ఎల్ ఐ కే కోటేశ్వరరావు ఎల్ఐ కిషన్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక బస్సులు

## -టి ఎస్ ఆర్ టి సి మేనేజర్ యు రాజలక్ష్మి.

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

కార్తీకమాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాల కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నవరం కు నవంబర్ 3,10,14,17,24 తేదీలలో 64099 సర్వీస్ నెంబర్ తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపినారు.అన్నవరం కు సత్తుపల్లి నుండి చార్జి 530 రూపాయలు గా నిర్ణయించినట్లు అదేవిధంగా పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 3,10,17,24 తేదీలలో 64097 సర్వీస్ నంబర్తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, సత్తుపల్లి నుండి చార్జీ 1500 రూపాయలు ఉంటుందన్నారు. అన్నవరం, పంచారామాల బస్సులకు ఆన్లైన్ రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించినట్లు ఆమె తెలిపారు. 30-40 మంది భక్తులు ఉన్నట్లయితే వారు అడిగిన తేదీలలో పుణ్యక్షేత్రాలకు బస్సులు సమకూర్చుతామని అన్నారు . శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు




ఇవ్వనున్నట్లు వివరించారు. తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ, కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ పుణ్యక్షేత్రాల దర్శనానికి నవంబర్13 రాత్రి బస్సులు బయలుదేరి 16వ తేదీ ఉదయం సత్తుపల్లి కి చేరుకుంటాయని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ కోరారు.

# ఘనంగా ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ / వేంసూర్ సూర్య న్యూస్.**

వేంసూరు మండలం మర్లపాడు రింగ్ సెంటర్లో శుక్రవారం నాడు ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జండా ఆవిష్కరణ జిల్లా నాయకులు పిల్లి భాస్కర్ ఆవిష్కరించారు. ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు 1920 అక్టోబర్ 31న మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు కార్మికుల కష్టాల్లో పాలుపంచుకుంటూ దేశవ్యాప్తంగా అనేక కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీ సంఘానికి దక్కుతుందన్నారు కేంద్రంలోన రేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులను బానిసలుగా చేయటం కొరకు పోనుకుంటుందని అన్నారు .దేశవ్యాప్తంగా కార్మికుల కొరకు అనేక పోరాటాలు త్యాగాలతో తీసుకు వచ్చిన 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యక్తులకు అనుకూలంగా మలుచుకుంటూ కార్మికులను కట్టు బానిసలుగా చేయుట కొరకు ఆనాడు పోరాడిన 8 గంటల పని విధానం నుంచి మళ్లీ 12 14 గంటల విధానం తీసుకురావడం కొరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ యొక్క ప్రయత్నాలను కార్మిక వర్గం గుర్తించి ఎదుర్కోవాల్సిన అవసరం




ఎంతైనా ఉందని రామకృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఏఐటియుసి 105వ పుట్టినరోజు శుభాకాంక్షలు కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడకమళ్ళ యోబు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బొందలచిట్టి బాబు వెంకటేశ్వరావు సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ వేంసూరుమండల నాయకులు జయరాజు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేంసూరు మండల పొద్దుటూరు వెంకటేశ్వరావు కొత్తపెల్లి ప్రశాంత్నా కొరకుప్పల నాగేంద్ర కనుమల కృష్ణ సాదు నాగరాజుషేక్ మిరాజ్ వేము మురళీకృష్ణ నడ్డి వెంకటేశ్వరరావు రాఘవులు అంబోజి రాంబాబు బోయ రవి మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ శాఖ వాట్సాప్ నెంబర్ 8897281111 ద్వారా పత్తి వివరాలు ....

## -జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు మార్కెటింగ్ శాఖ ద్వారా వాట్సాప్ నెంబర్ 8897281111 ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా క్రాప్ బుకింగ్ లో ఉన్న డేటాను,అమ్మకం విస్తీర్ణం, పత్తి సాగు అర్హత, తక్పట్టి వివరాలు, సి.సి.ఐ. సెంటర్ నందు వేచి యుండు సమయం, కొనుగోలు వివరాలు మొదలు గునవి తమ ఇంటి వద్ద నుండే తెలుసుకోవచ్చని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, మద్దులపల్లి మార్కెట్ పరిధిలో 9 జిన్నింగ్ మిల్లులలో సి.సి.ఐ. ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పత్తిని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా అక్టోబర్ నెల ఆఖరు వరకు 173.94 మెట్రిక్ టన్నుల పత్తిని 85 మంది రైతుల నుండి సీసీఐ కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు



కనీస మద్దతు ధర పొందాలంటే పత్తి తేమ శాతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకోవాలని, పత్తిలో నీరు చల్లుకొని సీసీఐ కేంద్రాలకు తీసుకొని రాకూడదని, విడిగా, లూజుగా తీసుకు రావాలని, దీని వలన పత్తి నాణ్యత పెరుగుతుందని, బస్తాల యొక్క ఎగుమతి, దిగుమతి అయ్యే ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అయి తొందరగా అమ్మకాలు పూర్తి అవుతాయని తెలిపారు. అలాగే రైతులు అందరూ ఒకేసారి కాకుండా దశలవారీగా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, పూర్తిగా ఆరిన పత్తిని అమ్మకానికి తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకుని వచ్చే సందర్భంలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబరును తప్పక వెంట తీసుకొని రావాలని ఎం.ఏ. అలీం ఆ ప్రకటనలో కోరారు.

# ఇండియన్ పసిఫిక్ స్పోర్ట్స్ ఫెడరేషన్ టి-20 పోటీలకు ఎంపిక

## - మిస్ట్ కళాశాల విద్యార్థి,

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వడ్డె బోయిన యశ్వంత్ కుమార్ ఇండియన్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారి నిర్వహించిన ఏడవ ఐపిఎస్ఎఫ్ నేషనల్ ఫెడరేషన్ తెలంగాణ క్రికెట్ టీం కు నాయకత్వం వహించి అక్టోబర్ నెల 25 నుండి 27 వరకు హరీష్ రాఘవ క్రికెట్ గ్రౌండ్( మధుర, ఉత్తరప్రదేశ్) లో జరిగిన క్రికెట్ పోటీలలో తెలంగాణ క్రికెట్ టీం ను ద్వితీయ స్థానంలో నిలపడం జరిగింది. అంతేకాకుండా అథ్లెటిక్స్ 100ఎమ్ పరుగు పందెంలో మొదటి స్థానం సాధించడం విశేషం.ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థి ని కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ చలసాని సాంబశివరావు ,చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .చలసాని హరికృష్ణ , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ జే.కుమార్ రాజా , ఫార్మసీ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రవీణ్ కుమార్ , ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ , ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్రరావు సివిస్సి విభాగాధిపతి పి. మారేశ్వర రావు , వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# పరలోకంలో ప్రవేశించిన క్రీస్తు దాసుడు.కె.వి బాబు

**-క్రీస్తు యేసు నందు మృతి చెందిన పాస్టర్ కుక్కల వీరబాబు**

**-దైవజనుల మధ్య ఘనంగా సమాధి కార్యక్రమం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో జన్మించి కొన్ని సంవత్సరాల క్రితం నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రవేశించి క్రీస్తు సువార్త సునాధాన్ని అనేక ప్రాంతాల్లో ప్రకటించిన క్రీస్తు దాసుడు...క్రీస్తు యేసు నందు పరలోకములో ప్రవేశించిన పాస్టర్ కుక్కల వీరబాబు (మండల కేంద్రంలో బైక్ మెకానిక్) ఇతనికి ఇద్దరు కుమార్తెలు.ఇక మన మధ్యలో లేడన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ జీర్ణించుకోలేక కన్నీటి పర్యంత్రం అయ్యారు.క్రీస్తు యేసు నామములో ఆయన సువార్త సునాదాన్ని అనేక ప్రాంతాల్లో విస్తరింప చేసి ఈ లోకపు యాత్ర ముగించుకోవడం విచారకారమే అయినప్పటికీ ప్రభువు నామములో సంతోషిస్తున్నామని దైవజనులు వెల్లడించారు. దైవజనుడు వీరబాబు భూస్థాపిత కార్యక్రమంలో బంధువులు స్నేహితులురక్తసంబంధికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గ ఎన్నిక...

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గౌరవ ఎంపీడీవో & ఎంపీ ఓగారి అధ్యక్షతన కామేపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు : జి. శంకర్ (కొమినేపల్లి పంచాయతీ కార్యదర్శి) అధ్యక్షులు: ఎండి. ఫజల్(రుక్కి తండా పంచాయతీ కార్యదర్శి) ఉపాధ్యక్షులు: బి ప్రవీణ్(గోవింద్రాల పంచాయతీ కార్యదర్శి) మహిళ ఉపాధ్యక్షులు:S. అనిత(పాతలింగాల పంచాయతీ కార్యదర్శి) ప్రధాన కార్యదర్శి : జే. రాంలాల్(కొప్పెన్ బంజర పంచాయతీ కార్యదర్శి) కోశాధికారి:నాగేంద్రబాబు(టేకులతండాపంచాయతీకార్యదర్శి) ఎన్నుకోవడం జరిగింది.

# సకల ఉద్యోగుల వన సమారాధనను విజయవంతం చేయండి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఖమ్మం జిల్లా కమిటీఆధ్వర్యంలో ఈనెల 3 న (ఆదివారం) చెరుకూరి వారి మామిడి తోట ఖమ్మం నందు (మమతా హాస్పిటల్ గొల్లగూడెం రోడ్డు) వన సమారాధన కార్యక్రమం సందర్భంగా ప్రతి ఉద్యోగి ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని ఖమ్మం అర్బన్ పిఆర్టియు అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి రవి కిరణ్ కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాష్ట్ర జేఏసీ నాయకులు అతిథులుగా హాజరవుతారాని,ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి వన సమారాధనకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ సత్యనారాయణ పారుపల్లి వెంకటేశ్వర్లు వెంకట కుమా రి గోపాలస్వామి సునీత రంగారావు మలీదు రాములు తదితరులు పాల్గొన్నారు.

# మోటాపురం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మోటాపురం గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కాంగ్రెస్ టీడీపీ నాయకులు దయాకర్రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. శుక్రవారం ఖమ్మం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ...గ్రామంలో రహదారుల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎంపికలో ఇతరత్రా అభివృద్ధి పనులలో తమ గ్రామంకు అధిక ప్రాధాన్యత ను కల్పించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలనీ కోరారు. తమ విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు,బెల్లం శ్రీనివాసరావు ,చావా కోటయ్య,బెల్లం వాసు, బెల్లం కృష్ణమూర్తి, గుగులోత్ చంటి,ఏలూరి మురళీ,టీడీపీ నాయకులు భాగం మురళీ,చావా హరి, నంబూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చింతగుర్తి గ్రామంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం

### -ముఖ్యఅతిథిగా కొర్లపాటి అన్నపూర్ణ

**రఘునాథపాలెం,(మేజర్ న్యూస్)**




చింతగుర్తి గ్రామంలో గ్రామ దీపిక రేణుక ,ఉమా సహకారం తో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఖమ్మం ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటరీ కొర్లపాటి అన్నపూర్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళా కూలీలతో మాట్లాడుతూ మహిళల సాధికారత విషయంలో ఇప్పుడు చాలా ముందంజలో వున్నారని సమానపనికి సమానవేతనాలు సమాజంలో మగవారితో పాటు సమాన హక్కులను చట్టం మనకు కల్పించినదని అలాగే పిల్లలను పనికి పంపకుండా చదివించాలని అమ్మాయిలను అబ్బాయిలను సమానంగా చూడాలని.. సమంగా అవకాశాలు కల్పించాలని.. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెరసుకువస్తే ఉచిత న్యాయ సహకారాన్ని అంధుచగలమణి పారా వాలంటరీ కొర్లపాటి అన్నపూర్ణ తెలిపారు.

# బీజేపీ అధికారం కోసం కులాలను,మతాలను అడ్డు పెట్టుకుంటుంది

### -కమ్యూనిస్టులను ఖతం చేస్తామని టీడీపీ తెలంగాణలో ఉందా
### -జనం కోసం కాంగ్రెస్, బీజెపీ,టీడీపీ నాయకులు జైలు కెళ్లారా...
### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ అధికారం కోసం కులాలను,మతాలను అడ్డు పెట్టుకుంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.మండలం లోని బైరవునిపల్లి లో సీపీఐ శుక్రవారం గ్రామ సభ ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ...ప్రజల కోసం నిస్వార్ధంగా పని చేసి జైలు జీవితాలను గడిపింది ఒక్క కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు.బీజేపీ, కాంగ్రెస్,టీడీపీ లు ఏనాడైనా జైలుకెళ్లిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీలను అంతం చేస్తామన్నా... వారు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కమ్యూనిస్టులను ఖతం చేస్తానన్న టీడీపీ తెలంగాణ లో ఉందా. ...ఏపీ కి తరలి పోయిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజలహక్కుల కోసం పోరాటం చేసే వారికి ఆక్సిజన్ లాంటిదని అన్నారు.కమ్యూనిస్టు పార్టీలన్నీ పుట్టింది సిపిఐ పార్టీ నుంచే అన్నారు. మోడీ హిట్లర్ మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు హిట్లర్కు ఈరోజు మోడీకి భయం పుట్టేది కమ్యూనిస్టులు చూసేనని అన్నారు. బిజెపికి రాముడు పై భక్తి లేదన్నారు.కేవలం ఓట్ల కోసం తప్ప బిజెపికి రాముడు మీద ప్రేమ లేదన్నారు.వంద సంవత్సరాలు కాదు ఇంకెన్నిళ్ళయినా ఉండేది కమ్యూనిస్టు పార్టీ అన్నారు.తెలంగాణలో మొదటిసారిగా సిపిఐ పార్టీ 100 ఏళ్ల సభను జరుపుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి మరికంటి ఉమారాణి, రమేష్,గ ండు సైదులు,వెంకటేశ్వర్లు తదితరులు ఆయనను ఘనంగా సన్మానిం చారు. ఈ సభలో జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,సహాయ కార్యదర్శి దండి సురేష్,మహమ్మద్ మౌలానా,మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్,సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్లు కనకబండి సీతారాములు,పెదపాక గురవమ్మ,మేకల పుల్లయ్య, మల్లెబోయిన ఉపే ందర్, పోలంపల్లి నారాయణ,కుంచం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ,ఎర్రుపాలెం పీహెచ్సీ లను ఆఫ్ గ్రేడ్ కు ప్రతిపాధనలు

### -సీహెచ్సీ లకు రూ. లక్ష, ఏరియా ఆసుప్రతులకు రూ.2 లక్షలు మంజూరు
### -జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలోని ముదిగొండ, ఎర్రుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సీహెచ్సీ గా అప్గ్రేడ్ చేసేందుకు ప్రతిపాధనలు పంపినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ తెలిపారు.మండల కేంద్రంలోని సీహెచ్సీ ని శుక్రవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగుల వద్దకు వెళ్లి ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న రెండు పీహెచ్సీలను అప్ గ్రేడ్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న ఆసుపత్రులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులు -కేటాయించారని అన్నారు. సీహెచ్సీ కి రూ.1 లక్ష, ఏరియా ఆసుపత్రులకు రూ.2 లకలను నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని నాలుగు సిహెచ్సిలు, మూడు ఏరియా ఆసుపత్రులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అత్యవసర పనుల కోసం నిధులను వినియోగించాలని అందుకు తగ్గట్టుగా పలుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ సేవలు మరింత అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య మిత్రలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ హెల్ప్ డ్రస్కులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. హాస్పిటల్స్ లో రోగులకు అందించి భోజనంలో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వైద్యులు ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా హాస్పిటల్స్ కు అత్యవసరమైన వాటిని వెంటనే అందించాలని స్థానికులు రామచంద్రపురం సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, చిర్రిపోతుల అంజని,కడియాల నరేష్, అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ కే రాజేష్,డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, ఆరోగ్య మిత్ర కిషన్ పాల్గొన్నారు.

# కేపసిటర్ వాడటం వల్ల మోటార్లకు రక్షణ...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



వ్యవసాయ మోటర్లకు కేపసిటర్లు వాడటం వల్ల కరెంట్ ఆద తో పాటు మోటార్లు కాలిపోకుండ దోహదపడుతుందని ఏ ఈ రాయల.సురేష్ తెలిపారు.విద్యుత్ సంస్థ సి ఏం డి,టీ జి ఎన్ పి డి సి ఎల్ ఆదేశాల మేరకు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఈ సురేష్ విద్యుత్ వినియోగంపై,ప్రమాదాలపై రైతులకు పలుసూ చనలు చేసారు.లూజ్ లైన్లు,ఒరిగిన స్తంబాలు,ప్రమాదంగా ఉన్న ఎటువంటి సమస్యలైన తమ దృష్టికి తేవాలని ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని గుర్తు చేశారు.రాతి సమయంలో ప్రతి రైతు జాగ్రత్తలు పాటించాలని కోరారు.అనంతరం కేపసిటర్ల వాడటం వల్ల లాబాలను ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు.ఈ కారక్రమంలో సిబ్బంది నరసింహారావు,రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు నెల్లూరి భద్రయ్యను పరామర్శించిన

### –మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డ కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య ను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం మండలం లోని మంద్రాజుపల్లి కొత్తూరు లో ఆయన నివాసం కు వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,పి.ప్రసాద్, నంబూరి సత్యనారాయణ, అనగాని నరసింహారావు, సోడేపొంగు ప్రశాంత్, శ్రీకాంత్,సిద్దు,మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పగిడిపల్లి నాగరాజు ఎంపిక



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుల ఎంపిక శుక్రవారం ఖమ్మంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సమాచారం హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఐడి కార్డులు మరియు నియామక పత్రాలు అందించారు.సమాచారం హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా ట్రెజరి గా పగిడిపల్లి నాగరాజు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతం కోసం ప్రతి ఒక కార్యకర్త పట్టుదలతో పని చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయే ్యలా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెంలో విజయవంతంగా న్యాయ విజ్ఞాన సదస్సు



**రఘునాథపాలెం (మేజర్ న్యూస్):**

రఘునాథపాలెం గ్రామంలోజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఖమ్మం వారి ఆదేశాల మేరకు రఘునాదపాలెం ఎస్సీకాలనీలో గ్రామ దీపిక స్వాతి సహకారంతో పార లీగల్ వాలంటీర్ కొర్లపాటి అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతూ మహిళలు అబ్బాయిలను, అమ్మాయిలను పెంచే విధానంలో వివక్ష చూపకుండా సమానంగా చూడాలని సమబావనతో పెంచాలని ఆడపిల్లలను బడికి పంపేటప్పుడు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని మంచి కుటుంబ వాతావరణం లో పెంచాలని అలాగే నెలసరి సమయంలో స్త్రీలు పరిశుభ్రత పాటించాలని పిల్లలను మత్తు పానియాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా గమనించాలని తెలిపారు.

## హక్కుల నేత సాయిబాబాకు నివాళులర్పించిన - టి యు ఎస్



**వైరాసూర్యమేజర్ న్యూస్:–**

ఆదివాసి హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా కి గురువారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఎస్ కె పాష మాట్లాడుతూ దేశంలోని పౌర హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు సాయిబాబా అని హక్కులనేతగా ఆయనకి ఎనలేని కీర్తి ఉందని అలాంటి నేతని దేశం కోల్పోయిందని అన్నారు. కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయన్ని అర్బన్ నక్సలైట్ పేరుతో 10 ఏళ్ల పాటు కారాగారంలో నిర్బంధించి శారీరకంగా, మానసికంగా ఆయన్ని వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతి ఉద్యమాలకు గిరిజన ఉద్యమాలకు సాయిబాబా చైతన్య స్ఫూర్తి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానం వల్లనే ఆయన పదేళ్ల జైల్లో మగ్గారని 90 శాతం వికలాంగుడిగా ఉన్న ఆయన పదేండ్లు తీవ్రమైన వేదనకి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా చేసిన న్యాయ పోరాటం ఫలితంగా నిర్దోషిగా బయటకు వచ్చినప్పటికి కొద్ది వ్యవధిలోనే,అమరుడు కావటం జరిగిందన్నారు ఆయన మరణానికి బిజెపి ప్రభుత్వం కారణమన్నారు. సాయిబాబా ఆశయాలను నేటి యువత ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరవరపు డేవిడ్ రాజు, సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు కన్నెగంటి నగేష్, పెదప్రోలు లక్ష్మయ్య, టి యు ఎస్ నాయకులు ఎస్.కె లాల్ మియా, సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ వెలదండి బాబు, ఓర్సు శ్రీనివాస్ రావు, ఎస్.కె హతాహుల్లా, నల్లగట్ల బాబు, కొండలు, శ్రీనివాసరావు, బోసు, గొడ్ల ప్రశాంతు, సత్యనారాయణ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

### – ఐదుగురు పై దాడి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పిచ్చికుక్క దాడి చేసి ఐదుగురు వ్యక్తులను గాయ పరిచిన ఘటన పెను బల్లిలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీ,ఎస్టీ కాలనీ లో గురువారం రాత్రి దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చుతూ దివాలి సంబరాలలో నిమగ్నమై ఉండగా కుక్క స్వైర విహారం చేసి ఒక వికలాంగుడు, ఇద్దరు చిన్న పిల్లలను, ఇద్దరు పెద్దవాళ్ళు పై దాడి చేసి గాయపరిచింది. దాడి చేసిన కుక్క పిచ్చి కుక్కగా స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పిచ్చి కుక్క దాడిలో గాయపడిన వారిని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పిచ్చి కుక్క దాడిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి కుక్కలు పెరిగిపోయి సంచరిస్తుండటంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్న పిల్లల్ని వృద్ధులను వదిలి పనులకు వెళ్ళేందుకు భయపడవలసి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు కుక్కల్ని నిర్మూలి వాటి బారీనుండి కాపాడాలని కోరుతున్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కులగణనపై అవగాహన సదస్సు

### –జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఈ నెల ఆరో తేదీ నుండి రాష్ట్రంలో నిర్వహించనున్న కులగణనపై నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఉదయం 11.00 గంటలకు అవగాహన సదస్సు,సమీక్షసమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన.. ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆదేశానుసారం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కుల గణనపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉందనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా నేడు జరిగే సదస్సులో పార్టీలకతీతంగా మేధావులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని కుల సంఘాల నాయకులు, మేధావి వర్గాల నాయకులు పాల్గొని తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంపు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గత 14 ఏళ్లగా అర్ధా ఆకలితో అలమటిస్తూ అరకోర సౌకర్యాలతో కాలం వెళ్లదీస్తున్న వసతి గృహాల విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ పోరాటం ఫలితంగానే మెస్ ఫాస్మోటిక్ చార్జీలు పెంచడం అభినందనీయమని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ పేర్కొన్నారు.స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,3 నుంచి7, వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 950 నుంచి 1330, 8,నుంచి 10 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 1100నుంచి 1540 ,ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు విద్యార్థిని విద్యార్థులకు 1500 నుంచి 2100 వరకు దీనితోపాటు కాస్మోటిక్ చార్జీలు 3నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 55 నుండి 175 వరకు 8నుండి 10వ తరగతి విద్యార్థులకు 75 నుండి 275 వరకు 3నుంచి 7 తరగతి విద్యార్థులకు 62 నుండి 150 వరకు 8నుండి 10 వరకు 62 నుండి 200 వరకు పెంపుదల చేయడం జరిగిందని ఇది ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వసతి గృహాల భవనాలకు మరమ్మతులు చేయించి కిటికీలు తలుపులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. లేనియెడల రానున్న రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నట్లు. ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్ వంశీ జిల్లా నాయకులు రాకేష్ ప్రతాప్ గణేష్ గోపి తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

### – అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణగా అందించిన బీపీ నాయక్



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్ ):**

మండల కేంద్రంలోని గిరిజన కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు లేక చిన్నారులు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పడుతున్న ఇబ్బం దులను స్థానికులు కాంగ్రెస్ యువ నేత బిపి నాయక్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన బీపీ నాయక్ సమస్య పరిష్కార మార్గం చూపే విధంగా శుక్రవారం అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి, అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అవసరాన్ని గుర్తించి వితరణగా అందించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న సమస్యల పట్ల పరిష్కార మార్గం చూపి వెంటనే స్పందించి మౌనిక సదుపాయాలు కల్పించిన బిపి నాయక్ ను అంగన్వాడీ సిబ్బంది, స్థానికులు అభినందించారు.

సూర్య
www.suryaa.com
శనివారం 02 నవంబర్ 2024

# పత్తి రైతులకు తప్పని తిప్పలు

**-12 శాతం మించితే కొనుగోలు చేయని సిసిఐ**
**-గత్యంతరం లేక తక్కువ దొరికే ప్రైవేటు వ్యాపారులకు విక్రయం**
**-గిట్టుబాటు కావడం లేదు అంటున్న అన్నదాత**
**- సీసీఐ కనికరం చూపట్లే**
**-తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి**
**-చామకూరి సునీల్ కుమార్ డిమాండ్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
దగపడ్డ రైతన్న పత్తి రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారండి ఆగస్టు సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పూత కాత రాలి దిగుబడి తగ్గింది కనీసం పత్తి పంటకు మంచి ధర ఉంటే పెట్టిన పెట్టుబడిన వస్తుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురయింది మార్కెట్ యార్డ్ లో పత్తి తీసుకు వచ్చిన రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పట్లేదు ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్నల నోట్లో మట్టి కొడుతున్నారు. పెట్టిన పెట్టుబడి సైతం రావలేదని దీనస్థితిలో... పంట విక్రయించిన తర్వాత కనీసం పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి రావడం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు తేమ కొర్రీలతో తమ పంటను ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోలు చేయకపోగా ప్రవేటు వ్యాపారాలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు సీసీఐ అధికారులు సైతం తమపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలలో సరియైన మద్దతు ధర లేక పత్తి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని పిండిప్రోలు గ్రామానికి చెందిన రైతులు చామకూరి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సిసిఐ మార్కెట్ ద్వారా అమ్ము కుందామంటే తేమశాతం పేరుతో రైతులను దగా చేస్తున్న మిల్లర్లు ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో 12% తేమ వస్తేనే పత్తికి మద్దతు ధర ఇస్తామంటున్న మిల్లర్లు కానీ 12% రావాలంటే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో రాదు కానీ మిల్లర్లు మాత్రం వ్యాపారస్తులుగానే త్యామశాతాన్ని పరిగణలు తీసుకొని పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుంది కానీ రైతులు ఆ విధంగా అమ్ముకోవాలంటే ఒక క్వింటాకు వచ్చేసి 4000 వచ్చే పరిస్థితి లేదు మరి రైతు కు ఏ విధమైన గిట్టుబాట్లు ధర వస్తుంది ఎక్కడ అమ్ముకుంటే గిట్టు ద్వారా గిట్టుబాటు ధర వస్తుంది రైతులు అయోమయంలో పడిపోయిన పరిస్థితి ఒక తిరుమలాయపాలెం మండలం అనే కాదు ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి ఇప్పుడున్న పత్తిని అమ్మాలంటే తేమ శాతం 18 నుంచి 22 శాతం వరకు వస్తుంది. ఆ 22 శాతం వస్తే రైతుకు 4500 నుంచి 5000 మాత్రమే వస్తుంది ఆ నాలుగున్నర 5000 రైతుకు ఇంటికి తీసుకొచ్చి కూలీలకు ఇవ్వటం తప్ప తనకు మిగిలేదేం లేదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరియైన మద్దతు ద్వారా ధరను అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు పత్తిని మొదటి నుంచి విత్తన దశ నుంచి విత్తనాలు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతు మోసపోయినాడు వర్షాభావన పరిస్థితుల వల్ల బతికున్న చేలు కూడా ఇప్పుడు ఒక పంటకే పరిమితమై చేలు ఎండిపోవడం జరిగింది వచ్చిన పంటను అమ్ముకుందామంటే కూడా సరైన గిట్టుబాటు ధర లేక అమ్మే పరిస్థితి లేక రైతు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు ప్రభుత్వం వారు స్పందించి రైతుకు సరైన మద్దతు ద్వారా పత్తిని కొనుగోలు చేసి అమ్మకాలు కొనుగోలు నిర్వహించాలని రైతులు కోరుకుంటున్నారు ఈ సమావేశంలో పిండిప్రోలు రైతులు గంధసిరి ఉపేందర్ నాగేశ్వరరావు సొంటి రాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల కళాశాలకు ఎన్నారై ఫౌండేషన్ ప్రతినిధి వితరణ

### -ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదగా అందజేత



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**
ఖమ్మం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ అంబేద్కర్ జూనియర్ కళాశాలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ లాక్స్ చేపూరి శ్రీమతి కిరణ్మయి కేసా జిరాక్స్ మిషన్ ప్రింటర్ అంద జేశారు. శుక్రవారం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా వాటిని అందజేశారు. అదేవిధంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా ప్రత్యేకంగా వేదికను సిద్ధం చేయడానికి సహకరిస్తామని కిరణ్మయి ఈ సందర్భంగా తెలిపారు. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పేద విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుస్తూ ఐఐటి నీట్ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చూపేలా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన అన్నారు. కళాశాలలో గతంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి ఎన్నారై ప్రతినిధి లకు ఐఐటి ,నీట్ వారాంతపు పరీక్షల ప్రశ్నాపత్రాలు ఇతర మెటీరియల్ జిరాక్స్ కు అవుతున్న ఇబ్బందిని వారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన వారు శుక్రవారం ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు లాక్స్ చేపూరి శ్రీమతి కిరణ్మయి పుట్టినరోజు సందర్భంగా కళాశాలకు జిరాక్స్, ప్రింటర్‌ను అందజే ఎడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఎన్నారై ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల అవసరాలను తీర్చడంతోపాటు భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఆర్థికపరమైన ఇబ్బందులు తీర్చే టందుకు ముందుకు రావడం గొప్ప విషయమని అడిషనల్ కలెక్టర్ అభినందించారు. కళాశాల విద్యార్థులు ఐఐటి , నీట్ లతోపాటు ఇతర జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో సాధించిన విజయాలను ప్రిన్సిపల్ వివరించగా అడిషనల్ కలెక్టర్ ఎన్ఆర్ఐ ప్రతినిధులు విద్యార్థు లను ప్రత్యేకంగా అభినంది ంచారు. కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ ప్రతినిధులు బయ్యన బాబూరావు, బోనాల రామకృష్ణ , కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు గ్రంధీ ప్రవీణ్ ఇంట్లో దీపావళి సంబరాలు

### - పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**సూర్య వైరా మేజర్ న్యూస్:**
యువజన కాంగ్రెస్ నాయకుడు గ్రంది ప్రవీణ్ నివాసంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఈ దీపావళి సంబరాల్లో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు తోపాటు వైరా పట్ణ కాంగ్రెస్ నాయకుడు దర్నా రాజశేఖర్ మరియు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వా సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ క్రాకర్స్ ను వెలిగించి దీపాలు సంబరం జరుపుకున్నారు. పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచే విధంగా దీపావళి మంచికి ప్రతిరూపంగా నిలిచిందని అన్నారు. ప్రవీణ్ ఇంట్లో సంబరాలు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్ రావు , మిట్టపల్లి రాఘవరావు,అనుమేలు బాస్కార్ రావు ,తటికొండ రాము ,మైలవరపు శ్రీనివాస్ రావు, జనర్దన్,గుండెల రవి,పెనుగోండ ఉపేందర్,మిట్టపల్లి సత్యనారాయణ, బండరి క్రిష్ణారావు, పసుమర్తి శేఖర్ ,రాయల నాగేశ్వరరావు,కొణతం రాజారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిజ్ఞ రచయితను ప్రభుత్వాలు గుర్తించాలి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
భారత దేశం నా మాతృభూమి భారతీయులందరు నా సహోదరులు ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుకు ప్రభుత్వాలు తగిన గుర్తింపుని ఇవ్వాలని ప్రతిజ్ఞ ప్రచార కర్త యం.రాం ప్రదీప్ అన్నారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రాముఖ్యత కలిగిన ప్రతిజ్ఞ రచయిత పైడి మర్రి వెంకట సుబ్బారావును ప్రజా ప్రతినిధులు విస్మరించడం విచారకరమని అన్నారు. ప్రతిజ్ఞ పాఠ్య పుస్తకాలలోకి వచ్చి 60 సంవత్సరాలు అయినప్పటికీ రచయిత పేరు దేశ వ్యాప్తంగా ముద్రించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ ప్రాముఖ్యతను వివరించే ప్రతిజ్ఞ సందేశం పుస్తక ప్రతులని పాఠశాల సిబ్బందికి ఆయన అందజేశారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. న్యాక్ టీం ఈనెల 24 , 25 తేదీలలో కళాశాలను సందర్శించి మౌలిక వసతులు విద్య పరిశోధన ఫలితాల పైన సంతృప్తి వ్యక్తం చేసారని తెలిపారు. కళాశాలకు ఏ గ్రేడ్ రావడానికి విద్యార్థులు, అధ్యాపకులు పూర్వ విద్యార్థులు, అభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించారని తెలిపారు. ఐ క్యూ ఏ సి బాధ్యులు రాకేష్ శ్రీరామ,వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు బొంద్యాలు, ప్రవీణ్, కృష్ణవేణి, ఇందిర,విద్యా ప్రవీణ, మార్జియన,రాంకుమార్,పద్మ రాణి, చేకూరి రమేష్, రమాదేవి, శ్యామల దేవి, శ్రీనివాస్ రావు, యాకోబు, వెంకన్న, కవిత, పేరెల్లి శ్రీను, రామారావు,చరిత్ర, గాయత్రి, సింధు, శైలజ, సాగరిక, వెంకన్న, దీప్తి, రామారావు లను ప్రిన్సిపాల్ అభినందించారు.

## నా నియోజకవర్గంలో ఎవరు కూడా, ఎక్కడ కూడా అధైర్యపడవద్దు నేనున్నాను

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**
**-షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్ట**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శుక్రవారం నాడు నియోజకవర్గంలోని పెనుబల్లి మండలంకు చెందిన లబ్ధిదారులకు 17 మందికి సుమారు 17,01,972 రూపాయిల విలువ గల చెక్కులను సత్తుపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ ఓ సి లను అందజేశాం,కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో నిరుపేదలను ఆదుకుంటామని నా నియోజకవర్గంలో ఎవరు కూడా, కూడా అధైర్యపడవద్దు అని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే ందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఎమ్మార్వో , కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ చౌదరి , పెన ుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జరగబోయే మాల ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయండి



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ అల్లాడి పాలరాజ్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 17న ఖమ్మం కేంద్రంలో జరగబోయే మాల, మాల ఉపకులాల ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయాలని షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ అల్లాడి పౌల్ రాజు పిలుపునిచ్చారు.భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీ లో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శు క్రవారం జరిగిన సమావేశం నకు ఆ సంఘం జిల్లా కన్వీనర్ అల్లాడి పౌల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాల ఉద్యోగుల, మాల ఉపకులాల, రిటైర్డ్ , కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ప్రైవేట్ ఉద్యోగులతో ఖమ్మం కేంద్రంలో తలపెట్టిన మాల, మాల ఉపకులాల ఆత్మీయ సమ్మేళన మహాసభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండి మాల ఉద్యోగులు ,మేధావులు, విద్యావంతులు, మహిళలు, విద్యార్థులు , మాల జాతి యావత్ తరలి వెళ్లి సభను జయప్రదం చేయాలని కోరారు .. ఈనెల 17న జరగనున్న మాలల ఉపకులాల ఆత్మీయ సమ్మేళన మహాసభకు ఎమ్మెల్యే గడ్డం వివేక వెంకటస్వామి , కే ఆర్, నాగరాజు ఎమ్మెల్యే , రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని, ఆయన తెలియజేశారు.. అలాగే మాల ఆత్మీయ సమ్మేళనాల రాష్ట్ర వైస్ చైర్మన్ పల్లా. రాజశేఖర్, ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం ఆదేశాలమేరకు ,ఖమ్మం జిల్లా మాల ఉద్యోగుల టీమ్ బాధ్యులు నాయకులు, అన్ని డిపార్ట్మెంట్ల వారీగా ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. ఖమ్మం, సత్తుపల్లి , కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ,తో పాటు భద్రాచలంలో ఉన్న ఉద్యోగులు , నాయకులు , మేధావులు, మహిళలు, విద్యార్థులు విద్యావంతులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన సభ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సమావేశంలో దామళ్ల సత్యం,దేగల వంశీ,శివ , పద్మారావు, మనోజ్,కల్యాణ్, కుమార్, భద్రాచలం మాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి అర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక భద్రాచలం రోడ్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆర్యవైశ్యుడైన పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ శీమకుర్తి సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘ మండల మాజీ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, తోకల హరీష్, దూబకుంట్ల శ్రీనివాసరావు, నరేష్, పవన్ కుమార్, శీమకుర్తి రవి, యశోద సత్యనందు, జల్లిపల్లి గుప్త, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అధికార, ప్రతిపక్ష పార్టీల తీరుపై మండి పడ్డ జన సేన మండల అధ్యక్షులు షేక్ రహీం..

### ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలని.. హితువు..



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం నిరుపేద ప్రజలకు ఎన్నో ఆశాజనకమైన బూటకపు హామీలు ఇచ్చి తీరా ప్రభుత్వం చేజిక్కించుకున్నాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, రాష్ట్ర ప్రజల యోగక్షేమాలు మరిచి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత దూషణలతో కాలయాపన చేస్తున్నారని దమ్మపేట మండల జనసేన అధ్యక్షులు షేక్ రహీం శు క్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని, తమ బ్రతుకుల్లో హర్షాధిరేఖాలు వెల్లి ఇరుస్తాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నటువంటి నిరుపేదకు నిరాశ మిగులుతుందని, ఇచ్చిన హామీ నెరవేర్చే విధంగా అడుగులు వేయకుండా ఒకరినొకరు దూషించుకుంటూ కేసులు పెడతామని జైళ్లకు పంపుతామని హెచ్చరికలతోనే కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగినటువంటి అవకతకుల గురించి వేలెత్తి చూపే విధంగా అధికార పార్టీ,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేక పోతుందని టిఆర్ఎస్ పార్టీ దూషించుకుంటూ రాష్ట్ర ప్రజల యోగక్షేమాలు గాలికి వదిలేశారని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి తరువాత వ్యక్తిగత దూషణలకు దిగితే బాగుంటుందని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు నాగేంద్ర నాయుడు, గోపిశెట్టి శ్యామ్, వెంకట్, కొండ పర్వ వినోద్, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## తొలి మహిళా ప్రధానికి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్







### ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రోగులకు పాలు పండ్లు పంపిణీ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకుని గరీబ్ హటావో.. భేటీ పడావో నినాదంతో పరిపాలన సాగించి ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ నీడ ఉండాలని లక్ష్యంతో పరిపాలన కోనసాగించి దేశ ప్రజలకు సుపరిపాలన అందజేశారు అన్నారు.. అదే స్ఫూర్తితో నేడు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కూడా ఆమె బాటలోనే పయనిస్తున్నారని.. నేటి యువత కూడా ఇందిరాగాంధీ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల నాయకులు నల్లమోతు రమణ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సంకా శంకర్, బడుగు శంకర్, కడియాల పుల్లయ్య, అన్వర్, బడుగు వెంకటేశ్వర్లు, బుంగ శ్రీను, నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, వేముల కోటి, శంకర్, రామారావు, నాగుల్ మీరా, బడుగు కృష్ణవేణి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

### నివాళులర్పించిన ఆటో కార్మికులు

భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆటో కార్మికులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఐఎన్ టియుసి, ఏఐటియుసి, ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, జూలూరుపాడు, వివిఎం బంజర్, అద్దాల ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు మదర్ సాహెబ్ (బాబా), యాకూబ్ జహీర్ హుస్సేన్, రియాజ్, కోండ్రు చిన్న వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, నాగుల్ మీరా, అశోక్, ముంతాజ్, నాగుల్ మీరా, పాషా, పెద్దిరాజు, మొగలా సాహెబ్, ఏ లక్యా, హెూటల్ చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 105వ ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా గురువారం నిర్వహించినట్లు ఏఐటీయూసీ. సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ చందర్ తెలిపారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అయిత శ్రీరాములు జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు, కనీస వేతనాలు సుప్రీంకోర్టు తీర్పును సైతం అమలు చేయడం లేదన్నారు.నేటికీ అరకొర వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారని ,ప్రభుత్వాలు ఎవరికి కోసం పనిచేస్తున్నాయో కార్మిక వర్గం ఆలోచన చేయాలన్నారు. బూర్జువా, భూస్వామ్య, పెట్టుబడి వర్గాల నుండి విముక్తి పొందాలంటే, కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆవలబిస్తున్న, కార్మిక వ్యతిరేక విధానాలను, 29 కార్మిక చట్టాలను, 4 చట్టాలుగా విభజించిందన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ,లేకపోతే ప్రభుత్వంపై రాబోయే కాలంలో, కార్మిక వర్గం ఐక్యంతోనే పెద్ద ఎత్తున హక్కుల సాధన కోసం ,మరిన్ని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల ఏఐటీయూసీ ప్రెసిడెంట్ ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, శ్రీరాములు,తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్ , కె .సతీష్ ,జి .యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాస్లైన్ ఆధ్వర్యంలో అమర వీరుల వారోత్సవాలు





**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో శుక్రవారం సిపిఐఎంఎల్ మాస్లైన్ ప్రజాపందా ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను పురష్కరించుకొని సంస్మరణ సభ ధర్ముల శ్రీరాముల అధ్యక్షుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకోవాలని అన్నారు. ప్రజల కోసం పోరాడి భారత విప్ల ఉద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ యోధులకు జోహార్లు అర్పించాలన్నారు. ఈ దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్తి చేసి తద్వారా సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేయటం ద్వారానే ఆ వీరులకు నిజమైన వారుసులుగా నిలబడగలమని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రకారం పోడు భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు అందరికీ ఇవ్వాలని, రూ. 2లక్షల రుణమాఫీలు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, పండ ముత్యాలు, కుంజా అర్జున్, కారం మల్లేష్, ధర్ముల రాంబాబు, బాబు, జెడ్డి నారాయణ, కొర్రి రాజు. కారం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు విటమిన్ ఏ ద్రావణం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్య బృందం చింతోని చెలక తండ గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి జ్వరం సర్వే, ఫ్రైడే డ్రైడె చేయడం తో పాటు పిల్లలకు విటమిన్ 'ఏ' ద్రావణం అందించడం జరిగిందని శుక్రవారం తెలిపారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను అందించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్లు కౌసల్య సింగ్ , గుజ్జ విజయ, ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ, లక్ష్మీబాయి, కమల, సుజాత, పద్మ, ఆదిలక్ష్మి, జయమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో భారతదేశం మాజీ ప్రధాని, భారత రత్న ,ఉక్కు మనిషి ,స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి, ఆమెకు నివాళులు గురువారం అర్పించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు . ఆమె దేశానికి చేసిన సేవలు, గొప్ప పనులు, పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, జిల్లా నాయకులు కోరం సురేందర్, బండ్ల రజిని, రాఫీ యా బేగం, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, మధు రెడ్డి, మూడ్ సంజయ్, మోకాళ్ళ పోషాలు, సామినేని సాయి, ధర్మ నాయక్,బానోతు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీ



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** తనది కాని సొమ్ము తనకు చిత్తు కాగితంతో సమానమని భావించి పోగొట్టుకున్న వారికే సొమ్ము అప్పగించి నిజాయితీకి మారుపేరుగా నిలిచాడు ఆ ఆటోడ్రైవర్. చర్ల మండలం ఆంజనేయ పురం గ్రామానికి చెందిన గౌరారపు రాంబాబు ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం అతడి ఆటోలో దుమ్ముగూడెం మండలం కట్టుకాలవ గ్రామానికి చెందిన మట్టా సీతమ్మ బంధువుల ఇంటికి వెళ్ళడానికి కలివేరు తోగుల వద్దగల పెద్దమిడిసిలేరు ఆటో అడ్డాలో గౌరారపు రాంబాబు ఆటో ఎక్కింది. దిగేటప్పుడు తన పర్సు ఆటోలో మరిచిపోయింది. మరుసటిరోజు ఉదయం ఆటో శుభ్రం చేస్తున్నప్పుడు ఆటోలో పర్సును గుర్తించిన రాంబాబు ఆరాతీసి పర్సు మట్టా సీతమ్మది అని తెలుసుకొని ఆమె సోదరి ఇంటికి వెళ్ళి పర్సును ఇచ్చాడు. అందులో యాభైవేల విలువగల బంగారు ఆభరణాలు, డబ్బు, నగదు, ఆధార్ కార్డు ఉన్నాయి. నిజాయితీగా పర్సు అప్పగించిన రాంబాబును మండలంలోని ఆటో డ్రైవర్లు, ప్రజలు అభినందిస్తున్నారు.

## వనమాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కుసాన వీరభద్రం



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం పాల్వంచలోని వనమా వెంకటేశ్వరరావు స్వగృహానికి వెళ్లి ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుసాన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి , నాయకులు సీతారాములు , హమీద్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండగపూట పేదింటి కుటుంబానికి అండగా నిలిచిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి



**అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం**

**ఆపదలో ఎవరున్నా నేనున్నానంటూ ముందుకు వస్తున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** పండగ పూట ఓ పేదింటి కుటుంబానికి అండగా నిలిచి నేనున్నానంటూ భరోసా కల్పించారు. జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వివరాల్లోకి వెళితే చంద్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన తలారి పాపమ్మ కొన్ని రోజులుగా క్యాన్సర్ గడ్డతో బాధపడుతుంది. దానికి తోడు బ్లడ్ ఇన్ఫెక్షన్స్ సోకి తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆమె భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు సంతానం కొడుకు, కూతురు, అందులో కుమారుడు కూడా ఇటీవలే మృతి చెందాడు. అయినా కూడా ఆమె నిరుత్సాహ చెందకుండా కూలి పనులు చేసుకుంటూ కూతురికి వివాహం చేసింది. వివాహమైన ఆమెకు పాప పుట్టిన తర్వాత కూతురి భర్త కూడా చనిపోయాడు. దీంతో కూతురు రమ్య ఆమె చిన్న పిల్ల ఇద్దరు తల్లి వద్దనే ఉంటున్నారు. కొన్ని రోజులుగా పాపమ్మకు అనారోగ్యం పెద్ద సమస్యగా మారి ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీనికి తోడు కూతురికి కూడా తీవ్ర అనారోగ్యం రావడంతో కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇలా ఆ కుటుంబం ఆర్థికంగా అనారోగ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఇదే విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి గురువారం పండగపూట బాధితురాలు ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకుని కొంత ఆర్థిక సాయం చేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమెకు హామీ ఇచ్చారు. పండుగ పూట ఓ కుటుంబం దీనాస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని చలించిపోయానన్నారు. అందుకోసమే ఆ కుటుంబానికి నాకు తోచిన సాయం చేశానని అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆపదలో ఎవరున్నా నేనున్నానంటూ ముందుకు వస్తున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి సేవా గుణాన్ని చూసి పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల నాయకులు నల్లమోతు రమణ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సంకా శంకర్, బడుగు శంకర్, కడియాల పుల్లయ్య, అన్వర్, బడుగు వెంకటేశ్వర్లు, బుంగ శ్రీను, నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, వేముల కోటి, శంకర్, రామారావు, నాగుల్ మీరా, బడుగు కృష్ణవేణి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.







## బిజెపి జిల్లా నేత మాదినేని సతీష్ జన్మదిన వేడుక





కోటమైసమ్మ ఆలయంలో అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దిశా పత్రిక జూలూరుపాడు మండల రిపోర్టర్ మాదినేని సతీష్ జన్మదిన వేడుకను జూలూరుపాడు శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బంధుమిత్రులు, అయ్యప్ప స్వాముల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఆలయం వద్ద మిత్రులు ఏర్పాటు చేసిన కేక్ ను సతీష్ కత్తిరించి స్నేహితులకు పంచారు.అనంతరం సతీష్ పుట్టినరోజు ను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించిన స్వాములకు అన్నప్రసద వితరణ నిర్వహించారు.పలు ఆధ్యాత్మిక, సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాదినేని సతీష్ ఆయురారోగ్యాలతో,అష్టఐశ్వర్యలతో, సుఖశాంతులతో నిండు నూరేళ్లు జీవించాలని స్వాములు దీవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నున్నా రంగారావు,బిజెపి మండల అధ్యక్షులు సిరపురపు ప్రసాద్, గురు స్వామి నేరెళ్లకుంట శ్రీనివాసరావు, పాత్రికేయ మిత్రులు మోదుగు ప్రభాకర్, నున్నా గోపాల రావు, కొలిపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయా సాధనకై పోరాడుదాం



**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** భూమి భుక్తి విముక్తి కోసం తమ నూరేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని అలా పోరాడినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు ,భూక్య హర్ష, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం టేకులపల్లి లో కాచినపల్లి అమరవీరుల స్మారక వర్ధంతి నిర్వహించారు. సీనియర్ నాయకులు భూక్య హర్ష జండా ఆవిష్కరించగా అనంతరం కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల విముక్తికై వారి సమస్యల పరిష్కారం కై పోరాడుతూ, అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు.మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షురాలు చింతా లక్ష్మి ,మేజర్ బేతంపూడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరశురాములు లను ప్రజాప్రతినిధులు అని చూడకుండా పోలీసులు పట్టుకొని కాల్చి చంపారని అన్నారు .రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు ,సహచరిని ,ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుశే నా కుమారిలను కాల్చి చంపేశారని, ఎన్ కౌంటర్ అంటూ కట్టు కథలు అల్లి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందన్నారు. కోటన్న, ఎల్లన్న ఇంకా ఎంతో మంది అమరవీరులు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం జీవితాంతం పోరాడిన వీరులన్నారు. పోడు భూముల పరిరక్షణ కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజల ఆధారాభిమానాలను పొందిన నాయకులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్ ,బానోతు వెంకట్రామ్ ,చంధ్య, ధరావత్ వెంకన్న,శంకరాచారి,భూక్య. నర్సింగ్ .బాలాజీ, మాజీ సర్పంచ్ భూక్య కీర్యా. బోడ మంచా,బిచ్చ .చింతా లాలమ్మ ,నోముల. భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీద్వారా సెలక్ట్ అయిన నూతన ఉపాధ్యాయులు ధనలక్ష్మి విజయ్ లకు ఆత్మీయ సన్మానం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి ఆళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీద్వారా సెలక్ట్ అయిన, నూతన ఉపాధ్యాయులు, కొమరం ధనలక్ష్మి, సుతారి విజయ్‌లను ఉమ్మడి మర్కోడు గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిటి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్య ను అందించడమే కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేది పాఠశాల విద్య అన్నారు. ఆధునిక కాలం లో మనిషి మనుగడ కు చదువు అనివార్య మైందని, చదువు కున్న మనిషి తన జీవితాన్ని బాగుపరచుకుంటారన్నారు.పిల్లలకు చిన్న తనం నుంచే మంచి అలవాట్లు, ప్రవర్తన, నైతిక విలువలు నేర్పిస్తే, ఉన్నత మైన మనిషి గా రాణించ గలుగుతారని. మంచి ,లక్షణాలు మాదిరి గా విద్య కూడా చిన్న తనం నుంచే అలవడాలని, విద్య ఉత్తమలక్షణాలను కలిగిస్తుందన్నారు. నూతనంగా ఉపాధ్యాయ వృత్తి లో వచ్చిన నూతన ఉపాధ్యాయులు విద్యా ప్రమాణా లు మెరుగు పర్చు టకు కృషి చేయాలని అంకిత భావంతో పని చేసి, ఫలితం సమాజానికి ఉపయోగపడాలన్నారు.ఈ కార్యక్రమము లో ఆదివాసీ ఐక్య కార్యచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య,మాజీ యంపి పి పడిగ. సమ్మయ్య,బి ఆర్ ఏస్ మండల అధ్యక్షులు, పాయం నర్సింహా రావు, మాజీ ఉపసర్పంచు లు, పాయం, వెంకట నారాయణ సుతారి, కాంతారావు, కొమరం ప్రభాకర్, న్యూడే మో క్రసీ డివిజన్ నాయకులు, కొమరం. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ముత్తయ్య,గోగ్గల. బాబు రవీందర్, నూతన ఉపాధ్యాయు ల తల్లి దండ్రులు, సుతారి, బుచ్చి రాములు, సత్యావతి,గ్రామ పెద్దలు, రాంబాబు, రామనాథం, అగ్ని,వినోద్, సురేష్, నారాయణ, గుమ్మడి, నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, పూనెం, రాజు, ముత్తేస్,సుతారి కృష్ణ, మల్లేష్, పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులు జాతీయ యోగాలోను నిష్ణాతులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల విద్యార్థులు బెంగుళూరు వేదికగా ఆధిత్య సాయి యోగా సెంటర్, శివజ్యోతి యోగాకేంద్రం వారు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ యోగా చాంపియన్ షిప్ లో భాగంగా అతున్నత ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రశంసాపత్రం, షీల్డ్‌తో సత్కరించారు. అదేవిధంగా ఉత్తమ జాతీయ యోగా గురువుగా గుమలాపురం సత్యనారయణని సన్మానించడము గర్వించదగ్గ విషయము. నేటి సమాజంలో మానసిక, శారీరక రుగ్మతలను పారద్రోలే దివ్య ఔషదంగా యోగా ఉపయోగపడుతందని విద్యార్థిని, విద్యార్థులు పాటించాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి సూచించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై. వి. సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, యోగా గురువు గుమలాపురం సత్యనారయణ, లగడపాటి రమేష్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్మారక సభలను జయప్రదం చేయండి

### సీపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ కార్యధర్శి పూనెం రంగయ్య.




**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – ఈనెల 1 నుంచి తొమ్మిదో తారీఖు వరకు జరిగే అమరవీరుల స్మారక సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి పూనెం రంగయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అనంతొగు సీతారాంపురం గ్రామాలలోని పూనెం సూరయ్య, పాయం బొర్రక్క స్మారక స్థూపాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారక సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత విప్లవోద్యమంలో నవంబర్ నెలకి ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత ఉన్నదని దేశవిముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవ కారులు నవంబర్ నెలలోనే అమరులు కావడం అత్యంత బాధాకరమని ఆ అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మెస్సు గోపాల్ మాట్లాడుతూ దున్నేవాడికే భూమి అనే నినాదంతో అమరులు చూపిన బాటలోనే వ్యవసాయ విప్లవ పోరాటాలు సాగించాలన్నారు. మార్క్సిజం మావో ఆలోచన విధానం ప్రాపంచిక దృక్పథం ఎంచుకున్నదని నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాలు మొదలుకొని అనేకమంది విప్లవ అగ్ర నేతలు పశువులు భాషారని అభివృద్ధి నిరోధక దోపిడీ అణిచివేత విధానాలపై సంఘటిత సమరశీల ఐక్య పోరాటలకు సంసిద్ధం కావాలని ప్రతిఘటన పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బత్తిని సత్యం, అటికం శేఖర్, యనగంటి రమేష్, పూనెం లక్ష్మణ్, బొమ్మెర వీరన్న, ఎర్రయ్య, పూనెం మంగ, తాటి రామకృష్ణ, పూనెం రమేష్, పూనెం శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు

### బిఆర్ఎస్ నాయకుడు కృష్ణా యాదవ్



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలో బిఆర్ఎస్ , మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుంట్రూ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో వాపోయారు. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కార్యకర్తల ను పట్టించు కొనే నాథుడే లేకుండా పోయారని ములకలపల్లి మండల అధ్యక్షుడి ఒంటెద్దు పోకడతో పార్టీ నాశనం అయిందన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ కి పట్టు మని పది మంది కార్యకర్తలు లేకుండా పోయారని పార్టీ కోసం ఉద్యమం సమయం నుండి కష్టపడ్డ నాయకుల కు పార్టీ లో కనీస గౌరవం లేదన్నారు. మండలం లో 34 బూతు లలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల లో తగ్గిన మెజారిటీ కి నైతిక బాధ్యత వహించి అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో అభ్యర్థుల ను వెతుకున్న దొరకరని అన్నారు. ఇ విషయమై మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ద్రుష్టి కి తీసుకు వెళ్ళమని అయినా మార్పు రాలేదని తెలంగాణ ఉద్యమ కారులపై వలస నాయకుల పెత్తనంను సహించేది లేదన్నారు. మూడు రోజు లలో సమస్య పరిస్కారం కాకపోతే గత ఐదు సంవత్సరాలు గా పార్టీ లో జరిగిన విషయాలు దళిత బంద్ బీసీ బందు ప్రభుత్వం సంక్షేమ పథకాల లో వచ్చిన ఆరోపణలు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్, అధినేత కె సి ఆర్ ,ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం లో కలిసి నేరుగా ఐదు పేజీల లేఖ తో వివరించనున్నట్లు అయన తెలిపారు.

## ఇందిరా గాంధీ ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి



### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – భారత ప్రధానిగా ఇందిరా గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ప్రధాని, భారతరత్న, దివంగతః ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం స్థానిక అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదరికం నిర్మూలన, హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి అని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలకనుగుణంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్ రావు, ఎస్ కే చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, కాపా శ్రీనివాసరావు, మస్నా శ్రీనివాస్, పాకలపాటి రోశయ్య చౌదరి, సందు ప్రభాకర్, యమ్మన మల్లిఖార్జున్, నక్కా నర్సింహారావు, సల్వాది రత్నం, సెట్టి కమలాకర్‌లి, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీ ఎస్ -5, 6 దశల కళాకారుడుదాసరి వీరమోహన్ కి సన్మానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**– కేటీపీ ఎస్–5, 6 దశలలో ఆర్టిజన్ గ్రేడ్ 2 , గా పనిచేస్తున్న దాసరి. వీరమొహన్ అక్టోబర్ 29వ తేదీన త్యాగరాయ గాన సభ యందు" కల్తీ నరసయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత స్వర మధురమ" అనే మెగా కల్చరల్ ఈవెంట్లో పాల్గొని పౌరాణిక నటన, గాయకులు కవి మొదలగు అంశాలలో పోటీపడి జాతీయస్థాయిలో గౌతమి బంగారు నంది పురస్కారం పొందటం జరిగినది.ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత వీర మోహన్ ని కేటీపీ ఎస్–5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం . ప్రభాకర రావు సన్మానించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహిస్తే వారు ఎన్నో కళలను ప్రదర్శించి వారి నైపుణ్యంతో ప్రజలకు మంచి సందేశాన్ని పంపుతారని వ్యాఖ్యానించారు.

## లగడపాటి ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని వనవాసి కళ్యాణ పరిషత్ లో ఆదివాసి విద్యార్థుల మధ్య దీపావళి వేడుకలు జరిపిన శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ యోగ గురువు గుములపురం సత్యనారాయణ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సూపరెండెంట్ ఆఫ్ ఇంజనీర్ కలవల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా లగడపాటి రమేష్ చంద్ ఆదివాసి విద్యార్థుల మధ్య దీపావళి పండుగ జరుపుకోవడం వారికి మిఠాయిలు, దీపావళి క్రాకర్స్ పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని కొనియాడారు.

## నవంబర్ 5న ఖమ్మంలో గిరిజన సమ్మేళనంను జయప్రదం చేయండి

### తెలంగాణ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం,జిలా కమిటీ పిలుపు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ గిరిజన సంఘం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా నాయకులు వాంకుడోత్ అమర్సింగ్ అధ్యక్షన జరిగింది. ఈనెల 5 నసమ్మేళనం జరుగుతుందని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ షణ్ముఖ్ తెలిపారు. గిరిజనసంఘం వ్యవస్థాపక నాయకుడు గుగులోత్ ధర్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా జరిగే సమ్మేళనంకు జనసమీకరణ, రాష్ట్ర క్లాస్లకు కార్యకర్తలను తరలించడం కోసం కన్వీనింగ్ కమిటీ ని ఎన్నికోవడం జరిగింది.కన్వీనర్ గా వాంకుడోత్ అమర్సింగ్ ని ఎన్నుకోవడం జరిగింది. కన్వినింగ్ కమిటీ సభ్యులుగా బి మధు, కే .షణ్ముఖ్, బి .లాలూ, ఎల్.కుమార్, బి .సంతోషీ, దేవేంద్ర,భూక్యా. శంకర్,ఎల్ . శ్రీనులను ఎన్నుకున్నారు.

## సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలి

### హెచ్ఎంఎస్ యూనియన్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్ )–** కొత్తగూడెం ఏరియా పివికే ఫై గనిలో పనిచేసే టెక్నీషియన్ కార్మికులు ఏరియాలో గల సర్ఫేస్ ఖాళీలలో కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని హెచ్ఎంఎస్ యూనియన్ కోరారు. దీనిలో భాగంగా హెచ్ఎంఎస్ యూనియన్ ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ ఆసిఫ్కు వినతి పత్రం అందజేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చాలాకాలం నుండి సర్ఫేస్లో ఖాళీలను భర్తీ చేయకుండా పైరవికార్లకు వంతపడుతూ డిప్యూటేషన్ మీద జూనియర్లను సైతం అవకాశం కల్పిస్తూ చాలా కాలం నుండి అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సీనియార్టీ ప్రాతిపదికను సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని డిప్యూటేషన్ వ్యవస్థను రద్దుచేసి అందరికీ న్యాయం చేయాలని సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసారు. దీనికి యూనియన్ నాయకులు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ఏరియా జిఎం, యూనియన్ సెంట్రల్ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా పోరాటం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు పివికే పై టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

### గుమ్మడి నర్సయ్య,చంద్ర అరుణ

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భారత విప్లవద్యమంలో భూమి,భుక్తి,విముక్తికై ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల వెలుగులో ప్రయాణించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ఇల్లందు పట్టణంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ లో పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడైన పగడాల వెంకన్న స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షత వహించగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. గుమ్మడి నరసయ్య చంద్ర అరుణ లు మాట్లాడుతూ గడిచిన 50 ఏళ్ల కాలంలో సొంత జీవితాలను వదిలిపెట్టి కష్టాలు,కన్నీళ్లు భరిస్తూ జైలు,నిర్బంధాలను ఎదుర్కొని పీడిత ప్రజలపక్షాన నిలబడి కొట్లాడిన విప్లవకారులను దొరలు, భూస్వాములు, గుండాలు హతమార్చారనిఅన్నారు. పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వందలాదిమంది విప్లవ కారులను పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే రాజకీయాల ఆధీనంలో ఆయుధాలను ఎత్తిపెట్టి ఆత్మరక్షణ పోరాటం కొనసాగించిన కాచినపల్లి అమరవీరులు, ముస్మీ అమరవీరులు, గౌందిగూడెంలో బత్తుల వెంకటేశ్వరరావు, చీకటి గండ్ల అడవిలో నీలం రామచంద్రయ్య,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, దొరన్న, లడాయి గడ్డలో ఎల్లన్న, రోళ్లగడ్డలో లింగన్న, మురళి, బక్క చింతలపల్లి లో గణేష్, వీసం బాటన్న, రాయల చంద్రశేఖర్, గుండాల చేతిలో బొర్ర వీరాస్వామి,పాపన్న, ధనుంజయ, తుమ్మలపల్లి హనుమంతరావు, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, బిక్కు మియా, చంద మంగయ్య, సింగ్ సత్యనారాయణ, బండారి




శ్రీను ఎర్రమళ్ళ ఎర్రయ్య,తుడుం రామయ్య, ముక్తి బిక్షం, బాబు,సజ్జ వీర బ్రహ్మం పొదెం నరసయ్య,పులుసు వెంకన్న, అసువులు బసారని తెలిపారు. ఆదివాసీ దళిత పీడిత వర్గాలను చైతన్యం చేసేందుకు కళారంగానికి అంకితమై తమ రక్తాన్ని రంగరించి కళా నైపుణ్యంతో అక్షర యుద్ధాన్ని చేసిన ఏనుగుల వెంకన్న,కాంపాటి చంద్రం, కోడి శ్రీరాములు స్ఫూర్తితో కళాకారులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ ఉద్యమంలో అనారోగ్యంతో గండి యాదన్న,పోట్ల కృష్ణమూర్తి,ముక్తార్ పాష,చింతా పంతులు, పాయం లక్ష్మయ్య,జలీల్, ఈసం భద్రన్న, చీమల నర్సయ్య,బొర్ర ముత్తయ్య,ఎల్ విశ్వనాధం, ఏనుగుల రాంబాబు,జడ మల్లయ్య, కోండ్రు భద్రయ్య, సంతోష్ (మొడి తోగు),చంద్రక్క, వర్స సూరన్న,పెద్ద బోయిన వెంకన్న, కొండ కాశీం లాంటి అనేకమంది విప్లవకారులు విప్లవాన్ని ఆకాంక్షించి విప్లవ బాటలో ప్రయాణించి అమరత్వం పొందారని తెలిపారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల బాటలో ప్రయాణించి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పట్టణ నాయకులు శేషయ్య, పిల్లి మల్లేష్ కొత్తపల్లి రఘు వేముల గురునాథం కూనూరి వీరన్న, ఎస్ డి రంజాన్ హమాలీ అధ్యక్షులు ఎలేందర్, భాజ్య, శీను, బెండపూడి రామారావు, సంపత్ మహేష్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో నవంబర్ 4న జంపాల చంద్రశేకర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య ల వర్ధంతి సభను జయప్రదం చేయండి

### పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మస్తాన్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** నవంబర్ 4న ఇల్లందులో నిర్వహించే జంపాల చంద్రశేఖర ప్రసాద్, నీలం రామచంద్రయ్యల వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. మస్తాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొమరారం ప్రభుత్వ హైస్కూల్లో ని విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్య లపై పోరాటం చేస్తున్న పి డి ఎస్ యు నిర్మాత జంపాల ప్రసాద్, నీలం రామచంద్రయ్యలను ఎమర్జెన్సీ కాలంలో పోలీసులు పట్టుకొని ఇల్లందు చీకటి గండ్ల అడవిలో చిత్ర హింసలకి గురిచేసి కాల్చిచంపారని మస్తాన్ అన్నారు. జంపాల చంద్రశేఖర ప్రసాద్, నీలం రామచంద్రయ్యల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ నవంబర్ 4వ తేదీన ఇల్లందులో సంస్మరణ సభ, ర్యాలీ నిర్వహిస్తున్నామని విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. తెలంగాణలో నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, హాస్టలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ ఛార్జీలు నామ మాత్రంగానే పెంచారని విమర్శించారు. ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు విద్యార్థులకు ఎటు సరిపోవట్లేదని, సరిపోయే విధంగా పూర్తిస్థాయిలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం లేదని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలను మూసివేసే కుట్రలు




చేస్తున్నారని ఆవేదన చెందారు. తెలంగాణ సాధించుకొని పది సంవత్సరాలు పూర్తయిన నేటికీ పాఠశాలలకు అన్ని వసతులతో కూడిన భవనాలు లేవని, ఉన్న పాత భవనాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ,లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం విద్యారంగా సమస్య లని పరిష్కారంకోసం జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటి అమరవీరుల ఆశయ బాటలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. 4వ తారీఖున ఇల్లందులో జరుగు ప్రదర్శన సభను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి నాయకుడు మోతిలాల్,గాంధీ, జోగా కృష్ణ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3వ తేదీ నుంచి పంచరామాలు, అన్నవరంకు ప్రత్యేక బస్సులు

### కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** కార్తీక మాసమును పురస్కరించుకొని ఈనెల 3వ తేదీ నుండి పంచరామాలు, అన్నవరం కు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు కొత్తగూడెం డిపో మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3, 10, 14, 17, 24 తేదీలలో పాల్వంచ, కొత్తగూడెం నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. పంచరామాలకు కొత్తగూడెం నుండి పెద్దలకు రూ. 1760/–, పిల్లలకు రూ. 940/–, పాల్వంచ నుండి పెద్దలకు రూ. 1820/–, పిల్లలకు రూ. 1000/– ఉంటుందని, అదేవిధంగా అన్నవరంకు కొత్తగూడెం నుండి పెద్దలకు రూ. 900/–, పిల్లలకు రూ. 380/–, పాల్వంచ నుండి పెద్దలకు రూ. 720/–, పిల్లలకు రూ. 390/– చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం అద్దె పద్ధతిలో సూపర్ లగ్జరీ బస్సులు ఇవ్వబడునని, తమిళనాడులోని అరుణాచల ప్రదర్శన, కానిపాకం, వేలూరు, గోల్డెన్ టెంపుల్ పుణ్యక్షేత్రాల దర్శనమునకు బస్సులు నడుపబడునని డిపో మేనేజర్ తెలిపారు. బుకింగ్ కోసం వెబ్ సైట్ ను కానీ 99592 25959, 73828 58008, 73828 58258 నెంబర్లకు కానీ సంప్రదించాలని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఈనెల 6 న కలక్టరేట్ ముందు దీక్ష,ధర్నా.

**ఎ.జె.రమేష్,**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 6 న రాష్ట్ర వ్యాప్తంగా కలక్టరేట్ ముందు ఒకరోజు దీక్ష,ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్ తెలియజేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయం లో సంఘం జిల్లా నాయకులు శివ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఎ.జె.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామి అమలుచేయలేదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని,కనీస వేతనం రూ 26 వేలు ఇస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని అనేక హామీలు ఇవ్వడమే కాక, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికి నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. హామీల అమలుకోసం మంత్రి సీతక్క,కమీషనర్ అనితా రామచంద్రన్ లను అనేక సార్లు కలిసి విన్నవించినా,ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తున్నారని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోగా,పని భారాన్ని మరింతగా పెంచుతున్నారని అన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు కూడా లేకుండా బానిస చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఈ కాలం లో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఒక్కరికీ కూడా ఒక్క రూపాయి నష్ట పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ లో పెట్టారని అన్నారు.గ్రామ పంచాయతీ లలో పంప్ మెకానిక్ లుగా పని చేస్తున్న వారిని మిషన్ భగీరథ కి మార్పు చేసి ట్రైనింగ్ లు ఇచ్చి విలేజ్ వాటర్ అసిస్టెంట్లు గా పేరు పెట్టీ వారితో పని చేయిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పని చేసిన సీనియారిటీ మొత్తం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గడచిన పదకొండు నెలల కాలం లో ముఖ్యమంత్రి మొదలు మంత్రి,కమీషనర్ తదితర అధికారులకు సమస్యల గురించి మొర పెట్టుకున్నా,పరిష్కరించలేదన్నారు.మండల కార్యాలయం ముందు ధర్నాలు,దీక్షలు చేశామని,కలక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు ,హైద్రాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా చేసినా ప్రభుత్వం నిండి ఏమాత్రం స్పందన లేదన్నారు.ఇప్పటికైనా కార్మికుల తక్షణ సమస్యలను పరిష్కరించాలని లేని యెడల నిరవధిక సమ్మె కి సిద్దమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశం లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు తొకల నరేష్,కాంతారావు,రోషమ్మ,వెంకట్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# బాలబాలికలతో ముఖాముఖిలో నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** కోవిడ్ భారిన పడి, తల్లితండ్రులను కోల్పోయిన 18 సం,, ల లోపు పిల్లలతో, స్థానిక కిన్నెరసాని ప్రాజెక్టు, ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖాముఖి నిర్వహించారు.ఈ క్రమంలో ఆ బాలబాలికల వ్యక్తిగత విషయాలను, విద్యా, వసతి, ఇతరత్రా విషయాల గురించి స్నేహపూర్వకంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా, వారి అభిప్రాయాలను, వారి అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. బాలబాలికలకు ప్రభుత్వం తరఫు నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆ బాలబాలికలకు బహుమతులు, మిఠాయిలు పంచారు, అనంతరం వారితో కలిసి భోజనం చేసారు. బాలబాలికలు బోటు షికారు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలతా లెనీనా: జిల్లా బాలల సంరక్షణ అధికారిణి హరికుమారి, వినోద్ కుమార్, శేషయ్య, కళ్యాణి, బాబు, భారతి, రాజు, లత .సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 6 సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే





### ఎన్యుమరేటర్లకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** ఈ నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, 3 వ తేదీ వరకు ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబము న కు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియజేశారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రము లోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి,రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలన్నారు. ఎన్యుమారెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు,సూచనలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి బాబూరావు, అంగన్వాడీ టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 6న కలెక్టరేట్ ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయండి



### విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలనే డిమాండ్ తో ఈనెల 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్.టి,బీసీ,దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25% రిజర్వేషన్ కల్పించాలని,2009 లో చట్టం చేసిన విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు,కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. విద్యాహక్కు చట్టం 2009(ఆర్టిఈ )అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు సాయి,వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాలన్నీ నాన్నతోనే...



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):** వయసు మళ్ళిన తల్లిదండ్రుల ఆలనాపాలనా చూడడం భారంగా భావించి వారిని వృద్ధాశ్రమాల్లో చేర్పించే కన్నబిడ్డలు ఉన్న ప్రస్తుత సమాజంలో తండ్రి చనిపోయినా తమ ఆనందాలన్నీ తండ్రితోనే ముడిపడ్డాయి అని ప్రతీ పండుగ వేడుకలను తండ్రి సమాధి వద్దనే నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఆ కుటుంబ సభ్యులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాతచర్ల గ్రామానికి చెందిన వేల్పుల రాజలింగం అటవీ శాఖలో ఉద్యోగిగా పనిచేసి తన ఆరుగురు పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్ది పదవీ విరమణ చేసి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. తండ్రి తమపై ప్రేమను మరచిపోలేని రాజలింగం పిల్లలు ఏ పండుగ వచ్చినా వేడుకలను ఇంటి వద్ద కాకుండా తండ్రి సమాధి వద్దనే జరుపుకుం టున్నారు. గురువారం దీపావళి పండుగకు కూడా తండ్రి సమాధి వద్ద దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చారు. తమ ఆనందాలన్నీ నాన్నతోనే ముడిపడి ఉన్నాయని చాలీచాలని జీతమైనా పిల్లల చదువులకు రాకుండా చూసుకుని తమను ప్రయోజకులుగా చేసిన నాన్న ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని భౌతికంగా తండ్రి తమ మధ్య లేనప్పటికీ తాము మాత్రం ఆయన బతికే ఉన్నట్టుగా భావిస్తున్నామని ఏ సంతోషం వచ్చినా ఆయనతోనే పంచుకుంటామని రాజలింగం కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు.

